सत्यमेव जयते

# జాతీయ విద్యా విధానం 2019 ముసాయిదా

## సారాంశం

**జాతీయ విద్యా విధానం ముసాయిదా కమిటీ**

**ఛైర్‌పర్సన్**

**కె. కస్తూరిరంగన్, ఇస్రో మాజీ ఛైర్మన్, బెంగళూరు**

**సభ్యులు**

ఎ. వసుధ కామత్, మాజీ విసి, ఎస్ఎన్‌డిటి ఉమెన్స్ యూనివర్శిటీ, ముంబై

బి. మంజుల్ భార్గవ, ఆర్. బ్రాండన్ ఫ్రాడ్ మాథమెటిక్స్ ప్రొఫెసర్, ప్రిన్స్టన్ యూనివర్శిటీ, యు ఎస్ ఏ

సి. రామ్ శంకర్ కురీల్, మాజీ వ్యవస్థాపకుడు విసి, బాబా సాహెబ్ అంబేద్కర్ యూనివర్శిటీ ఆఫ్ సోషల్ సైన్సెస్, మధ్యప్రదేశ్

డి. టి. వి. కట్టిమణి, విసి, ఇందిరా గాంధీ నేషనల్ ట్రైబల్ యూనివర్శిటీ, అమర్‌కాంటక, మధ్యప్రదేశ్

ఇ. కృష్ణ మోహన్ త్రిపాఠి, విద్యా సంచాలకులు (సెకండరీ), మాజీ ఛైర్‌పర్సన్, ఉత్తరప్రదేశ్ హై స్కూల్, ఇంటర్మీడియట్ ఎగ్జామినేషన్ బోర్డు, ఉత్తర ప్రదేశ్

ఎఫ్. మజ్హార్ ఆసిఫ్, ప్రొఫెసర్, సెంటర్ ఫర్ పర్షియన్ అండ్ సెంట్రల్ ఏషియన్ స్టడీస్, స్కూల్ ఆఫ్ లాంగ్వేజ్, లిటరేచర్ అండ్ కల్చర్ స్టడీస్, జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీ, న్యూఢిల్లీ

జి. ఎం. కె. శ్రీధర్, మాజీ కార్యదర్శి సభ్యుడు, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్, బెంగళూరు, కర్ణాటక

**కార్యదర్శి**

ఎచ్. షకీలా టి. షంసు, ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ), ఉన్నత విద్యా శాఖ, మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, న్యూఢిల్లీ.

## ముసాయిదా కమిటీ సభ్యులు

ఎ. మంజుల్ భార్గవ, ఆర్. బ్రాండన్ ఫ్రాడ్ మాథమెటిక్స్ ప్రొఫెసర్, ప్రిన్స్టన్ యూనివర్శిటీ, యు ఎస్ ఏ

బి. కె. రామచంద్రన్, సలహాదారు, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్, న్యూఢిల్లీ

సి. అనురాగ్ బెహర్, సి ఇ ఒ, అజీమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్ & వైస్ ఛాన్సలర్, అజీమ్ ప్రేమ్‌జీ యూనివర్శిటీ బెంగళూరు

డి. లీనా చంద్రన్ వాడియా, అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్, ముంబై

## విజన్

అందరికీ నాణ్యమైన విద్యను అందించడం ద్వారా, మన దేశాన్ని సుస్థిరమైన, శక్తివంతమైన జ్ఞాన సమాజంగా మార్చడానికి నేరుగా దోహదపడే భవిష్యత్తును ఊహించి భారత-కేంద్రీకృత విద్యావ్యవస్థను రూపొందించటానికి 2019 జాతీయ విద్యా విధానాన్ని తయారుచేసింది.

# విధాన అవలోకన - కీలక అంశాలు

## 1 . పాఠశాల విద్య

**ఎ. ప్రారంభ బాల్య విద్య:** ఈ విధానం ప్రారంభ సంవత్సరాల సంక్లిష్టతను నొక్కి చెబుతూ, గుర్తించదగినంత పెట్టుబడిని గణనీయంగా పెంచడం ద్వారా 2025 నాటికి 3-6 సంవత్సరాల మధ్య పిల్లలందరికీ నాణ్యమైన ప్రారంభ బాల్య సంరక్షణనూ విద్యను హామీనివ్వడం లక్ష్యంగా పెట్టుకుంది.

**బి. అక్షరాస్యతాపునాది – గణితశాస్త్రం :** 1-5 తరగతుల్లో ప్రారంభ భాష, గణిత శాస్త్రాలపై ప్రత్యేక శ్రద్ధ ఉంటుంది. 2025 నాటికి ప్రతి విద్యార్థికీ అక్షరాస్యతాపునాది, గణిత శాస్త్రాలను 5వతరగతి (గ్రేడ్), ఇంకా అంతకు మించి సాధించాలని ఈ విధానం లక్ష్యంగా పెట్టుకుంది.

**సి. పాఠ్యప్రణాళిక:** నూతనఅభివృద్ధిపరంగా తగిన పాఠ్యప్రణాళికను మెదడు అభివృద్ధి సూత్రాల, అభ్యాసాల ఆధారంగా బోధనా నిర్మాణాన్ని, పాఠశాల విద్య కోసం ఒక 5 + 3 + 3 + 4 పద్ధతిలో దీనిని అభివృద్ధి చేయటం జరిగింది. పాఠశాలలోని వృత్తి, నైపుణ్య విద్యా స్రవంతుల సమీకృతంలో విజ్ఞానశాస్త్రం, సాంఘిక శాస్త్రాలు, కళ, భాషలు, క్రీడలు, గణితశాస్త్రంతోపాటు అన్ని విషయాలకు సమాన ప్రాధాన్యతను కలిగివుంది.

**డి. సార్వత్రిక ప్రాప్యత:** ఈ విధానం వివిధ చర్యల ద్వారా 2030 నాటికి పాఠశాల విద్య అంతటకీ 100% స్థూల నమోదు నిష్పత్తిని సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

**ఇ. సమానమైన, సమ్మిళిత విద్య:** పుట్టుక లేదా నేపథ్యం పరిస్థితుల కారణంగా ఏ బిడ్డ కూడా నేర్చుకోవటానికిగానీ రాణించటానికిగాని ఎటువంటి అవకాశాన్ని కోల్పోకుండా చూసేందుకు ఈ విధానం అనేక సంఘటిత కార్యక్రమాలను కలిగి ఉంది. దీనిపై దృష్టి పెట్టడానికి ప్రత్యేక విద్యా మండలాలు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది.

**ఎఫ్. ఉపాధ్యాయులు:** బలమైన, పారదర్శక ప్రక్రియల ద్వారా ఉపాధ్యాయులను నియమించటం, జరుగుతుంది. పదోన్నతులు మేథ ఆధారితమైనవి. బహుళ-కాలపరిమిత ఆవర్తన పనితీరు అంచనాలు జరుగుతాయి. ఇంకా విద్యా నిర్వాహకులుగానూ లేదా ఉపాధ్యాయ శిక్షణాదారులు(అధ్యాపకులు)గా మారడానికి పురోగతి మార్గాలు అందుబాటులో ఉంటాయి.

**జి. పాఠశాల పాలన :** పాఠశాలలు పాఠశాల సముదాయాలుగా (10-20 ప్రభుత్వ పాఠశాలల) ఏర్పరచి, నిర్వహించబడతాయి - ఇది అన్ని మౌలిక వనరుల లభ్యతను నిర్ధారించే ప్రాథమిక పాలనా విభాగంగానూ కార్యనిర్వాహక పాలనగాను ఉండి మౌలిక సదుపాయాలు, విద్యాసంబంధ (ఉదా. గ్రంథాలయాలు), ప్రజలు (ఉదా. కళ, సంగీత ఉపాధ్యాయులు) - బలమైన వృత్తిపర ఉపాధ్యాయ సంఘం అవుతుంది.

**ఎచ్. పాఠశాలల నియంత్రణ:** ఆసక్తిసంఘర్షణలని తొలగించడానికి పాఠశాలల నియంత్రణ, కార్యకలాపాలను ప్రత్యేక సంస్థలు నిర్వహిస్తాయి. విధాన రూపకల్పన, నియంత్రణ, కార్యకలాపాలు, విద్యా విషయాలకు స్పష్టమైన, ప్రత్యేక వ్యవస్థలు ఉంటాయి.

## II. ఉన్నత విద్య

**ఎ. కొత్త నిర్మాణం:** భారీ స్థాయిలో మంచి సదుపాయాలతో వున్న ఉన్నత విద్య కోసం ఒక కొత్త దృష్టిని, నిర్మాణాన్ని కలిగి ఉండి, భారీ, మంచివనరులతో ఉత్సాహవంతమైనదిగా యోచించి, బహుశాస్త్రవిషయ (మల్టీడిసిప్లినరీ) సంస్థలతో దీనిని రూపొందించారు. ప్రస్తుతానికి 800 విశ్వవిద్యాలయాలను, 40,000 కళాశాలలను కలిపి సుమారు 15,000 అద్భుతమైన సంస్థలుగా ఏకీకృతం చేయడంజరుగుతుంది.

**బి. ఉదార విద్య:** విస్తృత-ఆధారిత ఉదార కళల విద్యను అండర్‌గ్రాడ్యుయేట్ స్థాయిలో సైన్స్, ఆర్ట్స్, హ్యుమానిటీస్, మ్యాథమాటిక్స్, వృత్తి నైపుణ్య క్షేత్రాలన్నిటిని సమీకృతం చేసి, ఒకేచోట ఉంచుతారు. ఇది ఊహాత్మక, సౌకర్యవంతమైన విద్యాప్రణాళికలను కలిగి ఉంటుంది. సృజనాత్మకంగా కలయికల అధ్యయనం, వృత్తి నైపుణ్య విద్య సమీకృతం, బహుళ ప్రవేశ/నిష్క్రమణలు ఉంటాయి.

**సి. పాలన:** సంస్థాగత పాలన స్వయంప్రతిపత్తిపై ఆధారపడి ఉంటుంది - విద్యా, పరిపాలన, ఆర్థికపరమైనవి. ప్రతి ఉన్నత విద్యా సంస్థ ఒక స్వతంత్ర బోర్డు నిర్వహిస్తుంది.

**డి. నియంత్రణ:** ఆర్థిక నిజాయితీ, ప్రజా ఉత్సాహత్వాన్ని నిర్ధారించడానికి "తేలికైనదే కాని గట్టిది" - ప్రామాణిక, నిధులు, అధికారిక గుర్తింపు నియంత్రణలు ఆసక్తిసంఘర్షణలను తొలగించడాన్ని స్వతంత్ర సంస్థలు నిర్వహిస్తాయి.

## III. ఉపాధ్యాయ విద్య

ఉపాధ్యాయ తయారీ కార్యక్రమాలు కఠినంగా ఉండి, శక్తివంతమైన, బహు  విషయ ఉన్నత విద్యా సంస్థలలో జరుగుతాయి. బహు  విషయ సంస్థలలో అందించే ప్రత్యేక 4 సంవత్సరాల సమీకృత-దశ-ప్రత్యేక (ఇంటిగ్రేటెడ్ స్టేజ్-స్పెసిఫిక్), విషయ ప్రత్యేక బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయునిగా మారడానికి ఒక ప్రధాన మార్గం. మైన, పనిచేయని ఉపాధ్యాయ విద్యాసంస్థలు మూసివేయబడతాయి.

## IV. వృత్తిపర విద్య

వృత్తిపర విద్య అంతా ఉన్నత విద్యావ్యవస్థలో అంతర్భాగంగా ఉంటుంది. స్వతంత్ర సాంకేతిక విశ్వవిద్యాలయాలు, ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయాలు, న్యాయ,  వ్యవసాయ విశ్వవిద్యాలయాలు లేదా దీనిలోవున్న సంస్థలు లేదా ఇతర క్షేత్రాలను నిలిపివేయడం జరుగుతుంది.

## V. వృత్తి నైపుణ్య విద్య

ఇది విద్య అన్నింటిలో అంతర్భాగంగా ఉంటుంది - ఈ విధానం 2025 నాటికి కనీసం 50% మంది అభ్యాసకులకు వృత్తి విద్యను అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## VI. నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్

దేశవ్యాప్తంగా పరిశోధన, ఆవిష్కరణల  కలుగజేయడానికి, విస్తరింపజేయడానికి కొత్త సంస్థను ఏర్పాటు చేయడం జరుగుతుంది.

## VII. విద్యలో సాంకేతికత

అన్ని స్థాయిలలోని విద్యను సముచితంగా సాంకేతికతను సమీకృతం చేయడం, తరగతి గది ప్రక్రియలను మెరుగుపరచడం, వృత్తిపరమైన ఉపాధ్యాయ అభివృద్ధికి తోడ్పడడం, వెనుకబడిన వర్గాలకు విద్యా ప్రవేశాన్ని మెరుగుపరచడడం ఇంకా విద్యా ప్రణాళిక, పరిపాలన,  నిర్వహణలను క్రమబద్ధీకరించడం ఈ విధాన లక్ష్యం.

## VIII. వయోజన విద్య

ఈ విధానం 2030 నాటికి 100% యువత, వయోజన అక్షరాస్యతను సాధించడమే లక్ష్యంగా పెట్టుకుంది.

## IX. భారతీయ భాషల ఉన్నతి

ఈ విధానం అన్ని భారతీయ భాషల పరిరక్షణ, పెరుగుదల, ఘనతలకు హామీ ఇస్తుంది.

## X. విద్యకు  పెట్టుబడి పెట్టడం

ప్రభుత్వ విద్యను విస్తరింపజేయడానికీ చైతన్యవంతం చేయడానికి గణనీయమైన ప్రభుత్వ పెట్టుబడి ఉంటుంది.

## XI. రాష్ట్రీయ శిక్షా ఆయోగ్

ప్రధాన మంత్రి నేతృత్వంలో రాష్ట్రీయ విద్యా ఆయోగ్ లేదా జాతీయ విద్యా కమిషన్ ఏర్పడుతుంది - ఇది భారతదేశంలో విద్య దృష్టికి సంరక్షునిగా ఉంటుంది.

# విధాన వివరాలు - కీలక అంశాలు

# పాఠశాల విద్య

## 1. ప్రారంభ బాల్య సంరక్షణను విద్యను బలోపేతం చేయడం

**లక్ష్యం:** 2025 నాటికి 3-6 సంవత్సరాల వయస్సుగల ప్రతి బిడ్డకు ఉచిత, సురక్షితమైన, అధిక నాణ్యతగలిగి, అభివృద్ధిపరంగా తగిన సంరక్షణను, విద్యను అందించటం.

ప్రారంభ బాల్య విద్య క్లిష్టతనూ ఒక వ్యక్తి జీవితమంతా దాని ప్రయోజనాల నిలిచిఉండే అంశాన్ని ఈ విధానం నొక్కి చెబుతుంది.

ఎ. **స్థానిక అవసరాలు, భౌగోళికం ఇప్పటికే ఉన్న మౌలిక సదుపాయాల**పై బహుముఖ, పదునైన విధానాల ద్వారా గణనీయమైన విస్తరణతోపాటు, ప్రారంభ బాల్య విద్య సౌకర్యాలను బలోపేతం చేయటం జరుగుతుంది.

బి. ముఖ్యంగా సామాజిక-ఆర్థికంగా వెనుకబడిన జిల్లాలు/ప్రదేశాలకు ప్రత్యేక శ్రద్ధను వహించడంతోపాటు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. నాణ్యతకు, ఫలితాలకు తగిన పర్యవేక్షణ కోసం ప్రక్రియలు ఏర్పాటు చేయడం జరుగుతుంది.

సి. ప్రారంభ బాల్య విద్య  అధ్యాపకులకూ తల్లిదండ్రులకు ఈ ఇరువురినీ ఉద్దేశించిన ఒక బోధనా రూపురేఖనూ ఒక పాఠ్యప్రణాళికను అభివృద్ధి చేయడం జరుగుతుంది. ఈ రూపురేఖ 0-3 సంవత్సరాల పిల్లలకు తగిన అభిజ్ఞా ఉద్దీపనను కలిగించడంతోపాటు, 3-8 సంవత్సరాల పిల్లలకు విద్యాపరమైన మార్గదర్శకాలను కలిగి ఉంటుంది.

డి. అభ్యాస-స్నేహపూర్వక వాతావరణాలు, నిరంతర వృత్తిపరమైన అధ్యాపకుల అభివృద్ధి, ప్రారంభ బాల్య విద్య కోసం దశ-నిర్దిష్ట శిక్షణ, మార్గదర్శకత్వం, నిరంతర వృత్తిపరమైన అభివృద్ధి, అంరత్గరనైపుణ్యాలను మెరుగుపరచడానికి అవకాశాలతో కలిపి ఈ రూపకల్పనను చేపట్టడం జరుగుతుంది.

ఇ. ప్రారంభ బాల్య విద్య అన్ని అంశాలు **విద్యా మంత్రిత్వ శాఖ** పరిధిలోకి వస్తాయి (ప్రస్తుతం దీనికి ఉన్న మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ  పేరు మార్చబడుతుంది) ప్రారంభ బాల్య విద్యను మిగిలిన పాఠశాల విద్యతో సమర్థవంతంగా అనుసంధానించడం జరుగుతుంది – 2019నాటికి విద్యా, మహిళా శిశు అభివృద్ధి,  ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖలు సంబంధించిన పరివర్తన ప్రణాళికను సంయుక్తంగా ఖరారు చేయడం జరుగుతుంది.

ఎఫ్. అన్ని ప్రీ-స్కూల్ విద్యలను (ప్రైవేట్, ప్రభుత్వ, దాతృత్వ) కలుపుకొని ఒక **సమర్థవంతమైన నాణ్యత నియంత్రణను లేదా వ్యవస్థను** ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇది సమ్మతిని నిర్ధారించడానికి ఉపయోగపడుతుంది.

జి. తల్లిదండ్రులు తమ పిల్లల అభ్యాస అవసరాలకు చురుకుగా మద్దతు ఇవ్వడానికి వీలుగా పెద్ద ఎత్తున సమాచారాన్ని వ్యాప్తి చేయడం, భారీ స్థాయిలో సలహాలను తీసుకోవడం ద్వారా **వాటాదారుల నుండి గిరాకీని** ఉత్పత్తి చేయడం జరుగుతుంది.

ఎచ్. 3–6 సంవత్సరాల పిల్లలకు ఉచిత, తప్పనిసరి నాణ్యమైన విద్యను అందుబాటులో ఉంచి భరోసా ఇవ్వడానికి ఈ **2009 విద్యా హక్కు చట్టాన్ని** విస్తరించటం జరుగుతుంది.

## 2. పిల్లలందరిలోను అక్షరాస్యతా పునాదిని, గణితాన్ని భరోసా ఇవ్వడం

**లక్ష్యం: 2025 నాటికి, 5 వ తరగతి, అంతకు మించినవాటిలో  ప్రతి విద్యార్థి లోను అక్షరాస్యతా పునాదిని, గణితాన్ని సాధించడం.**

ఈ విధానం తీవ్రమైన అభ్యాస సంక్షోభాన్ని గుర్తించింది. ప్రారంభ భాష, గణితానికి సంబంధించినంత వరకు సమ్మతిని బట్టి దీనికి అత్యధిక ప్రాధాన్యతనిస్తుంది.

ఎ. పోషణ, అభ్యాసం విడదీయరాని విధంగా ముడిపడి ఉన్నాయి. **మధ్యాహ్నం భోజన** కార్యక్రమం **విస్తరించబడుతుంది** - ప్రీ-ప్రైమరీ, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పోషకమైన ఉపాహారం, మధ్యాహ్నం భోజనం రెండూ అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి అయ్యే ఖర్చు ఆహార ఖర్చులుతోను ద్రవ్యోల్బణంతో ముడిపడి ఉంటుంది.

బి. 1-5 **తరగతులలో అక్షరాస్యతా పునాది, గణితాలపై దృష్టి పెరగడం** జరుగుతుంది.దానితోపాటుగా అనుకూల అంచనా, నాణ్యమైన సామగ్రి లభ్యత గలిగి, ఇది ఒక బలమైన వ్యవస్థగా ఉంటుంది. భాష జాతీయ , గణిత వనరులు జాతీయ ఉపాధ్యాయ పోర్టల్‌లో అందుబాటులో ఉంటాయి.

సి. సాంకేతిక జోక్యాలు ఉపాధ్యాయులకు సహాయపడే ఉపకరణాలను ప్రయోగాత్మకంగా పరిశీలించడం జరుగుతుంది. ప్రభుత్వ/ప్రజా, పాఠశాల గ్రంథాలయాలను, పఠన సంస్కృతిని నిర్మించడానికి ప్రయోగాత్మకంగా విస్తరించడం జరుగుతుంది.

డి. గ్రేడ్ 1 విద్యార్థులందరూ మూడు నెలల సుదీర్ఘ **పాఠశాల సిద్ధపాటు మాడ్యూల్** శిక్షణ పొందుతారు.

ఇ. **ఉపాధ్యాయ విద్య** అక్షరాస్యతా పునాదికి, గణితానికి  కొత్తగాప్రాధాన్యతనిచ్చే విధంగా **పునఃరూపకల్పన** చేయడం జరుగుతుంది.

ఎఫ్. **జాతీయ సహాయక ఉపాధ్యాయుల** (నేషనల్ ట్యూటర్స్ ప్రోగ్రాం) (సహబోధకులను కలుపుకొని), నుండి బోధకులను తీసుకొని పరిహార సూచనాత్మక సహాయక కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుంది.

జి. ప్రతి పాఠశాల స్థాయిలో **విద్యార్థి-ఉపాధ్యాయ నిష్పత్తిని** 30:1 లోపుగా ఉండేటట్లు హామీ ఇవ్వడం జరుగుతుంది.

**ఎచ్. సామాజిక కార్యకర్తలు, సలహాదారులు** పిల్లలందరినీ నిలుపుకోవడానికీ మానసిక ఆరోగ్యానికి  హామీ ఇవ్వడానికి సహాయపడతారు. తల్లిదండ్రుల భాగస్వామ్యం, స్థానిక సమాజం ఇంకా విద్యా స్వచ్ఛంద సేవకుల సమీకరణ  అక్షరాస్యతా పునాదికి, గణితశాస్త్రానికి సంబంధించిన విధాన లక్ష్యాలను నెరవేర్చడానికి సహాయపడతారు.

## 3. అన్ని స్థాయిల విద్యలో సార్వత్రిక ప్రాప్యత, నిలుపుదల ఉండేలా చూడటం

**లక్ష్యం: 2030 నాటికి 3-18 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ ఉచిత, తప్పనిసరి నాణ్యమైన పాఠశాల విద్య పాల్గొనే ప్రాప్యతను సాధించండి.**

నమోదులో పురోగతిని గమనించినప్పుడు, పాఠశాలలోని పిల్లలను నిలబెట్టుకోవడంలో మన అసమర్థతపై ఆ విధానం ఆందోళన వ్యక్తం చేస్తుంది.

ఎ. వివిధ చర్యలనుతీసికొని 2030 నాటికి మాధ్యమిక పాఠశాల ద్వారా ప్రీ-స్కూల్ లో **100% స్థూల నమోదు నిష్పత్తి** సాధించి అవసరాలను తీర్చగలిగి ఉండాలి.

బి. ఇప్పటికే ఉన్న పాఠశాలల్లోకి విద్యార్థులను తీసుకోవడాన్ని పెంచడం, పరిధిలోనివి ఇంకా సేవ చేయని ప్రదేశాలలో కొత్త సౌకర్యాలు అభివృద్ధి చేయడం. రవాణా, వసతిగృహ సౌకర్యాల ద్వారా పాఠశాలను హేతుబద్ధీకరణ చేయటం అదే సమయంలో విద్యార్థులందరికీ, ముఖ్యంగా బాలికలకు భద్రతను హామీ ఇవ్వడం ద్వారా **ప్రాప్యత అంతరాలు** తొలగించడం జరుగుతుంది.

సి. **పిల్లలందరూ పాల్గొనడాన్ని, నేర్చుకోవడాన్ని హాజరు** ద్వారా కనుగొనడం, నేర్చుకోవడానికి నమోదు చేసుకున్న పిల్లల హాజరును, అభ్యాస ఫలితాలను జాడను కనుగొనడం, కౌమారదశలో ఉండి, దీర్ఘకాలంగా పాఠశాల నుండి బయటికి వచ్చేసినవారిని, మధ్యలో పాఠశాలను మానివేసినవారిని ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్తలు, సలహాదారులు, కార్యక్రమాల ద్వారా జాడను కనుగొనడం జరుగుతుంది. నేర్చుకోవడానికి నియత, అనియత విధానాల ప్రమేయం, ఓపెన్, దూర పాఠశాలలో విద్యనభ్యసించడం, సాంకేతిక వేదికల వంటి బహుళ మార్గాల ద్వారా బలోపేతం చేసి, వాటిని అందుబాటులో ఉంచడం జరుగుతుంది.

డి. ఆరోగ్య సమస్యల కారణంగా పాఠశాలకు హాజరు కాలేకపోయిన విద్యార్థులు విషయంలో, వీలైనంత **త్వరగా వారు పాఠశాలకు తిరిగి వచ్చేలా చర్యలు** తీసుకోవడానికి పాఠశాలల్లో ఆరోగ్య కార్యకర్తలను నియమించడం, విద్యార్థులలోనూ తల్లిదండ్రులులోనూ దాదాపు సమాజమంతటికీ తగిన ఆరోగ్య సేవలపైన వారికి అవగాహన కలిగించడంతోపాటుగా వాటిని అనుసంధానించడాన్ని హామీ ఇవ్వడం జరుగుతుంది.

ఇ. **విద్యా హక్కు చట్టం** అవసరాలను గణనీయంగా తక్కువ నియంత్రణతో (శారీరక, మానసిక) భద్రత, ప్రాప్యత, చేరిక, లాభాపేక్షలేని స్వభావంగల పాఠశాలలు, అభ్యాస ఫలితాల కనీస ప్రమాణాలకు హామీ ఇవ్వడం జరుగుతుంది. ఇది స్థానిక వైవిధ్యాలను, ప్రత్యామ్నాయ నమూనాలను అనుమతించడం, ఇంకా పాఠశాలలను ప్రారంభించడానికి ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలకు అనుమతినిస్తూ సులభతరం చేయడం జరుగుతుంది.

ఎఫ్. ప్రీ-స్కూల్ నుండి 12వ గ్రేడ్ వరకు ఉచిత, నిర్బంధ విద్య అందుబాటుకు హామీఇవ్వడానికి **విద్యా హక్కు చట్టాన్ని విస్తరింపజేయడం జరుగుతుంది**.

## 4. పాఠశాల విద్యకు కొత్త పాఠ్యప్రణాళిక, బోధనా నిర్మాణం

**లక్ష్యం:** విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మకత, శాస్త్రీయ స్వభావం, సహకారం, బహుభాషావాదం, సమస్య పరిష్కారం, సామాజిక బాధ్యత, డిజిటల్ సంఖ్యాత్మక అక్షరాస్యత వంటి సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహించే 21 శతాబ్దపు నైపుణ్యాలను ప్రోత్సహించటానికి బదులుగా మూస పద్ధతిలో వల్లె వేయడం పద్ధతిలో తగ్గించి, 2022 నాటికి పాఠ్య ప్రణాళిక, బోధనలు రూపాంతరం చెందుతాయి.

పాఠశాల విద్య పాఠ్య ప్రణాళిక, బోధనా నిర్మాణం వివిధ దశలలో వారి అభివృద్ధిపరమైన అవసరాలకు ప్రతిస్పందనగానూ, సంబంధంగానూ అభ్యాసకుల అభిరుచులకు తగినట్లుగాను చేయడానికి పునర్నిర్మించబడుతుంది.

ఎ. పాఠ్య ప్రణాళిక, బోధనా నిర్మాణం, పాఠశాల విద్య కోసం పాఠ్య ప్రణాళిక రూపురేఖకు మార్గనిర్దేశం చేయడానికి ఒక **5 + 3 + 3 + 4 రూపకల్పనను** చేస్తారు:

- పునాది (వయస్సు 3-8 సంవత్సరాలు): వేగవంతమైన మెదడు అభివృద్ధి; ఆటలు, క్రియాశీల ఆవిష్కరణల ఆధారంగా నేర్చుకోవడం.
- సిద్ధపాటు దశ (8-11 సంవత్సరాలు): ఆటలు, ఆవిష్కరణలపై నిర్మించడం; నిర్మాణాత్మక అభ్యాసానికి పరివర్తనను ప్రారంభించడం.
- మధ్య దశ (11-14 సంవత్సరాలు): విషయాలలో భావనలను అభ్యాసంచేయడం; కౌమారదశను ప్రారంభించడం.
- ద్వితీయ దశ (14-18 సంవత్సరాలు): జీవనోపాధి, ఉన్నత విద్యకు సిద్ధపాటు; నవయవ్వన యుక్తవయస్సులోకి మారడం.

బి. ద్వితీయ దశ నాలుగు సంవత్సరాల బహుశాస్త్రవిషయ అధ్యయనాన్ని కలిగి ఉంటుంది. విద్యార్థులు విషయాన్ని లోతుగా అధ్యయనంచేయాడానికి, విమర్శనాత్మక ఆలోచనకు, జీవిత ఆకాంక్షలపై శ్రద్ధ చూపుతూ వారి ఎంపికకు వెసులుబాటు గలిగి ఉంటారు.

సి. అభ్యాసకులను అభివృద్ధి చేయడానికి పాఠశాల విద్య పాఠ్యవిషయాన్ని, ప్రక్రియను తిరిగి కొత్త చేయవలసి ఉంటుంది. **పాఠ్యప్రణాళిక** భారాన్ని తగ్గించి అవసరమైన ఆలోచనలకు, కీలకమైన అంశాలకు మాత్రమే పరిమితంచేయటంతోపాటుగా అనుభవపూర్వక అభ్యాసానికి స్థానం కల్పించడం జరుగుతుంది.

డి. భాషలలో ప్రావీణ్యం, శాస్త్రీయ స్వభావం, సౌందర్య, కళల దృష్టి ,సమాచారం, నైతిక తార్కికం, సంఖ్యాత్మక (డిజిటల్) అక్షరాస్యతలనూ భారతదేశ జ్ఞానం, స్థానిక సమాజాలు, దేశం, ప్రపంచం ఎదుర్కొంటున్న క్లిష్టమైన సమస్యలపై పరిజ్ఞానాన్ని పెంపొందించే విధంగా విద్యార్థులందరూ ప్రోత్సహించబడడం జరుగుతుంది.

ఇ. **సౌకర్యవంతమైన పాఠ్యాంశాలు** - పాఠ్య, సహ-పాఠ్య లేదా అదనపు పాఠ్యాంశాల ప్రాంతాలను కఠినంగా వేరు చేయకుండా; కళలు , శాస్త్రాలు, 'వృత్తి' , 'విద్యా' స్రవంతులు - మాధ్యమిక పాఠశాల స్థాయిలో విషయ ప్రాంతాలను మార్చే అవకాశంతో విద్యార్థుల ఎంపికను అనుమతిస్తుంది.

ఎఫ్. **విద్య స్థానిక భాష / మాతృభాష**లో కనీసం 5 వ తరగతి వరకు ఉంటుంది, అయితే దాదాపుగా 8 వ తరగతి వరకు ఉంటే బాగుంటుంది, అవసరమైన చోట ఒక సౌకర్యవంతమైన (ద్విభాషా) భాషా విధానంతో ఉంటుంది.

జి. అధిక నాణ్యతగల పాఠ్యపుస్తకాలు స్థానిక భాషలలో అవసరమైన విధంగా, సాధ్యమైనంతవరకు అందుబాటులో ఉంచడం జరుగుతుంది. వైకల్యంగల విద్యార్థుల కోసం ప్రత్యక పఠనసామగ్రిని అభివృద్ధి చేయడం జరుగుతుంది.

ఎచ్. **త్రి భాషా సూత్రం** దేశవ్యాప్తంగా (ఒకే) తో అమలు చేయడం జరుగుతుంది; భాషా ఉపాధ్యాయులను నియమించడానికీ అభివృద్ధి చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఐ. 6-8 తరగతుల్లోని విద్యార్థులందరికీ **వృత్తిపరమైన** నైపుణ్యాలు, చేతిపనులపైన ఏడాది పొడవునా కోర్సులో శిక్షణనివ్వడం జరుగుతుంది. తొందరగా వారికి వృత్తిపరమైన అంశాలపై కలగటం ప్రారంభమవుతుంది. 9-12 తరగతులలో పిల్లలకు సాంప్రదాయ విద్యా కోర్సులతో పాటుగా వృత్తి విద్యా కోర్సులకు ప్రాప్యతను కూడా కలిగి ఉంటారు. "కలగలుపు – జతపరుచు" ('మిక్స్ అండ్ మ్యాచ్') అనే విధంగా విద్యార్థులకు ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది.

జె. 2020 చివరి నాటికి **జాతీయ పాఠ్య ప్రణాళిక రూపురేఖ** పునఃసమీక్షించడంతోపాటు సవరించబడుతుంది. అన్ని ప్రాంతీయ భాషలలో అందుబాటులో ఉంటుంది. కొత్త **పాఠ్యపుస్తకాలను** అభివృద్ధి చేసి, అధిక నాణ్యత గల అనువాదాలను చేయడం జరుగుతుంది.

**కె. మదింపు:** విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడేలా మదింపు మార్చబడుతుంది. అన్ని పరీక్షలు (బోర్డు పరీక్షలతో సహా) అధిక క్రమ సామర్థ్యాలతో పాటు కీలక అంశాలనూ నైపుణ్యాలను పరీక్షించటం జరుగుతుంది. 2025 నాటికి, మధ్యతరగతి స్థాయిలో, ఆపై వాటిలో మదింపు కంప్యూటరీకరించి దాని ద్వారా

పరీక్ష ఉంటుంది. 2020/2021 నుండి, జాతీయ అటానమస్ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ద్వారా వివిధ విషయాలలో పరీక్షలు ఇంకా వివిధరకాల విషయాల మీద పరీక్షలను నిర్వహిస్తుంది, వీటిని సంవత్సరంలో బహుసందర్భాలలో రాయవచ్చు.

ఎల్. పాఠశాల నుండి జిల్లా స్థాయిలు, నివాస వేసవి కార్యక్రమాలు, ఒలింపియాడ్లు, పోటీల ద్వారా అంశ-కేంద్రీకృత, పథక-ఆధారితల ద్వారా ఏక ప్రతిభలను, ఆసక్తులను గుర్తించడం, ప్రోత్సహించడం జరుగుతుంది.

## 5. మార్పుకు మార్గదర్శకులు – ఉపాధ్యాయులు

**లక్ష్యం:** పాఠశాల విద్య అన్ని స్థాయిలలోని విద్యార్థులందరూ ఉద్వేగభరితమైన, ప్రేరేపిత, అధిక అర్హత కలిగిన, వృత్తిపరంగా శిక్షణ పొంది, చక్కటి సిద్ధపాటుగలిగిన ఉపాధ్యాయుల ద్వారా బోధనను హామీ ఇవ్వటం జరుగుతుంది.

'మన సమాజంలోని అతి ముఖ్యమైన సభ్యులు, మార్పుకు మార్గదర్శకులు' ఉపాధ్యాయులు. నాణ్యమైన విద్యను ప్రోత్సహించడానికి చేసే ఏ ప్రయత్నమైనా విజయం గురువు నాణ్యతపై ఆధారపడి ఉంటుందని ఈ విధానం దార్శనికంగా ఊహిస్తుంది.

ఎ. నిరుపేద, గ్రామీణ లేదా గిరిజన ప్రాంతాలలోని వారిని అత్యుత్తమ విద్యార్థులుగా సమర్థతకలుగజేసే నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ బి.ఎడ్. ప్రోగ్రామ్ ఉంటుంది. **మేధ ఆధారిత ఉపకారవేతనాలు** ఉంటాయి. కొన్ని సందర్భాల్లో, వారి స్థానిక ప్రాంతాలలో ఉపాధి హామీ కూడా ఇవ్వడం జరుగుతుంది. బడుతుంది. ముఖ్యంగా మహిళా విద్యార్థులను గురిగా పెట్టుకొని జరుగుతుంది.

బి. అన్ని పాఠశాలల్లో సమగ్ర ఉపాధ్యాయ అవసరాల ప్రణాళిక ఆధారంగా ఒక బలమైన ప్రక్రియ ద్వారా **ఉపాధ్యాయుల నియామకం** జరుగుతుంది, స్థానిక ఉపాధ్యాయులకు, స్థానిక భాషలో నిష్ణాతులుగా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది, వైవిధ్యానికి హామీనిస్తుంది. మొదటి అడుగులో పునఃరూపకల్పన చేసి, ఉపాధ్యాయ అర్హత పరీక్ష, ఆ తర్వాత మౌఖిక పరీక్ష (ఇంటర్వ్యూ), బోధనా ప్రదర్శన ద్వారా జరుగుతుంది. ఉపాధ్యాయులను జిల్లాకు నియమించడం ఇప్పుడు అనేక రాష్ట్రాల్లో చేస్తునట్లుగానే జరుగుతుంది, వారిని ఒక పాఠశాల సముదాయానికి నియమించడం, పారదర్శక మైన సాంకేతిక-ఆధారిత వ్యవస్థ ద్వారా స్థిర పదవీకాలం, నియమ-ఆధారిత బదిలీలు ఉంటాయి. గ్రామీణ ప్రాంతాల్లో బోధించడానికి వారిని ప్రోత్సహిస్తారు.

సి. **'సహాయక ఉపాధ్యాయులు'** (అర్హత లేని, ఒప్పంద ఉపాధ్యాయులు) 2022 నాటికి దేశవ్యాప్తంగా పూర్తిగా **నిలిపివేయడం** జరుగుతుంది.

డి. **ఉపాధ్యాయ వృత్తిపరమైన నిరంతర అభివృద్ధికి** అనువైన పద్ధతిపై ఆధారపడి ఉంటుంది. ఉపాధ్యాయులు తాము ఏమి నేర్చుకోవాలనుకునేదాన్ని ఎలా నేర్చుకోవాలనుకుంటున్నారో వారే ఎంచుకుంటారు. ప్రారంభ ఉపాధ్యాయులను ప్రేరేపించడంలోనూ ఒకే చోట ఉంచే మార్గదర్శక ప్రక్రియలపై దృష్టి నిలుపుతారు. ఎంపిక-ఆధారిత వృత్తిపరమైన అభివృద్ధిని ప్రారంభించడానికీ ప్రతి ఒక్కఉపాధ్యాయుని వృత్తిపరమైన పర్యవేక్షణ ప్రక్రియలపై దృష్టి సారించడం జరుగుతుంది. సాంకేతిక-ఆధారిత వ్యవస్థను ఆయా

రాష్ట్రాలు అవలంబించాల్సి ఉంటుంది.పాఠ్యప్రణాళికకు సంబంధించి కేంద్రీకృత నిర్ణయం ఉండదు, మాదిరి (క్యాస్కేడ్-మోడల్) శిక్షణ ఉండదు, కఠినమైన నిబంధనలు ఉండవు. ఈ కార్యక్రమాలను ఉపన్యాసాలకు వనరు వ్యక్తులను చాలా జాగ్రత్తగా ఎంపిక చేయడం, తద్వారా సమర్థవంతంగా శిక్షణ పొందడం జరుగుతుంది. వారి పాత్రలో పదవీకాలం ఉంటుంది.

ఇ. ఉపాధ్యాయుల పనిని **సులభతరం చేయడానికి** తగినంత భౌతిక మౌలిక సదుపాయాలూ సౌకర్యాలు, అభ్యాస వనరులతోపాటు కావలసిన విద్యార్థి-ఉపాధ్యాయ నిష్పత్తిని నిర్ధారిస్తారు. విద్యార్థులందరూ నేర్చుకునేందుకు సహాయపడే విధంగా అన్ని స్థాయిలలో కార్యక్రమాలు ఏర్పాటు చేయడం, తద్వారా ఉపాధ్యాయులు నేర్చుకునే విద్యార్థులకుహామీ ఇవ్వడానికి సహాయపడుతుంది.

ఎఫ్. ఉపాధ్యాయులందరూ పాఠశాల సమయంలో బోధనేతర కార్యకలాపాల రూపంలో **ఎటువంటి ఆటంకాలు లేకుండా బోధించగలగాలి** (ఉదా. మధ్యాహ్నం భోజనం వండటం, పాఠశాల సామాగ్రిని సేకరించడం మొదలైనవి). క్రమంగా, కారణం లేకుండా పాఠశాలకు హాజరుకానందుకు లేదా అనుమతి పొందిన సెలవు లేకుండా ఉన్నందుకు ఉపాధ్యాయులు జవాబుదారీగా ఉంటారు.

జి. ప్రతి ప్రధాన **ఉపాధ్యాయుడు/రాలు లేదా పాఠశాల ప్రిన్సిపాల్ పాఠశాల అభివృద్ధి ప్రక్రియలకు, సహాయక పాఠశాల సంస్కృతి**ని నిర్మించడానికి బాధ్యత వహిస్తారు. పాఠశాల నిర్వాహక కమిటీని సున్నితమౌతుంది. అటువంటి సంస్కృతికి మద్దతుగా పాఠశాల విద్య డైరెక్టరేట్ అధికారులు వారి పనితీరును మార్చడానికి పునరభ్యసన చేయించవలసి ఉంటుంది.

ఎచ్. భారతీయ భాషలలోని ఉపాధ్యాయులకూ అధ్యాపకులకు, విద్యార్థులందరినీ కలుపుకుని వారికి హామీ ఇచ్చే విధంగా ఉండే **అధిక-నాణ్యతగల** పఠనసామగ్రిని వారివారి ప్రాధాన్యతా క్రమాన్ని బట్టి ఇవ్వబడుతుంది.

ఐ. ప్రస్తుతం ఉన్న అన్ని విద్యా సహాయక సంస్థలను బలోపేతం చేయడానికి, జాగ్రత్తగా ఒక ప్రణాళికతో విద్యా సహాయక సంస్థలను పునరుజ్జీవింపచేయడానికి తగిన ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

జె. ఉపాధ్యాయులందరూ కనీస సంవత్సరాల బోధనా అనుభవం తర్వాత **విద్యా పరిపాలన లేదా ఉపాధ్యాయ విద్యలో ప్రవేశించగలుగుతారు**. దీర్ఘకాలంలో, అన్ని విద్యా పరిపాలనా స్థానాలు పరిపాలనపై ఆసక్తి ఉన్న అత్యుత్తమ ఉపాధ్యాయులకు కేటాయించబడతాయి.

## 6. దేశంలోని ప్రతి బిడ్డకు సమానమైన, సమ్మిళిత విద్య

భారతదేశంలోని పిల్లలందరికీ ప్రయోజనం చేకూర్చే విద్యావ్యవస్థను రూపొందించాలని తద్వారా ఏ పిల్ల/పిల్లవాడు కూడా పుట్టుక పరిస్థితుల కారణంగా లేదా నేపథ్యాన్ని బట్టి నేర్చుకోవటానికిగానీ రాణించటానికిగాని ఎటువంటి అవకాశాన్ని కోల్పోకుండా ఉండేవిధంగా చూడడాన్ని ఈ విధానం లక్ష్యంగా పెట్టుకుంది.

**లక్ష్యం:** సమగ్ర, సమానమైన విద్యావ్యవస్థను సాధించడం, తద్వారా పిల్లలందరూ నేర్చుకోవడానికీ అభివృద్ధి చెందడానికి సమానమైన అవకాశాన్ని కలిగివుంటారు. తద్వారా 2030 నాటికి (లింగ భేదంలేకుండా) అన్ని లింగ, సామాజిక వర్గాలు పాల్గొనడంతోపాటుగా అభ్యాస ఫలితాలు కూడా సమానంగా ఉంటాయి.

ఎ. **తక్కువ ప్రాతినిధ్యం గల సమూహాల విద్యార్థులను లక్ష్యంగా పెట్టుకొని వారిపట్ల తగినశ్రద్ధ, మద్దతునిస్తూ** ప్రారంభ బాల్య విద్య, అక్షరాస్యతా పునాది, గణితశాస్త్రం, పాఠశాల ప్రాప్యత, నమోదు, హాజరుకు సంబంధించినంతవరకు ఈ విధాన చర్యలు ఉంటాయి.

బి. దేశవ్యాప్తంగా (వెనుకబడిన) ప్రాంతాల్లో **ప్రత్యేక విద్యా మండలాలు** ఏర్పాటు చేయడం జరుగుతుంది. స్పష్టమైన సామాజిక అభివృద్ధి, సామాజిక-ఆర్థిక సూచికల ఆధారంగా ఈ మండలాలను ప్రకటించడానికి ఆయా రాష్ట్రాలను ప్రోత్సహించడం, రాష్ట్రం ఖర్చు చేసే ప్రతి రూపాయికి 2:1 నిష్పత్తిలో కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది. ఈ మండలాలను కలిగివుండడానికి గల కీలక ఆలోచన, ఈ విధానంలో పేర్కొన్న వాటన్నిటినీ ఒక సంఘటిత పద్ధతిలో, తక్కువ ప్రాతినిధ్యం గల సమూహాలను విలీనం చేసే లక్ష్యంగా పనిచేస్తాయి, ఈ మండలాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త పర్యవేక్షణ పనిచేస్తాయి.

సి. కొన్ని **కీలక ప్రారంభకార్యక్రమాలు** ఉపాధ్యాయుల సామర్థ్య అభివృద్ధికి, ఈ అంశాల పట్ల నిరంతరం సున్నితంగా మార్చడం, విద్యాపరంగా తక్కువ ప్రాతినిధ్యం వహించే సమూహాల నుండి ఎక్కువ శాతం **ఉపాధ్యాయుల** నియామకానికి ప్రత్యామ్నాయ మార్గాలను సృష్టించడం, విద్యాపరంగా తక్కువ ప్రాతినిధ్యం లేని సమూహాల నుండి ఆయా పాఠశాలల్లో **విద్యార్థి-ఉపాధ్యాయ నిష్పత్తి** 25:1 కంటే ఎక్కువ లేకుండా పరిమితం చేయడం, **సమ్మిళిత పాఠశాల వాతావరణాన్ని సృష్టించడం**, వేధింపులు, బెదిరింపులు, లింగ-ఆధారిత హింసను పరిష్కరించటానికి, వేత పద్ధతులను తొలగించే యంత్రాంగాల స్థాపనకు **పాఠ్యప్రణాళికను** చడం తద్వారా అందరినీ (కలుపుకొనిపోయేలా) సమ్మిళితం చేయడం జరుగుతుంది.

డి. నేషనల్ రిపోజిటరీ ఆఫ్ ఎడ్యుకేషనల్ డేటాలో ప్రతి విద్యార్థికి సంబంధించిన తాజా సమాచార నిర్వహణ, సెంట్రల్ ఎడ్యుకేషనల్ స్టాటిస్టిక్స్ డివిజన్ చేపట్టిన **సమాచార విశ్లేషణ**తో ఉంటుంది.

ఇ. ప్రత్యేకంగా ఉపకారవేతనా(స్కాలర్‌షిప్)లను అందించడం కోసం ఒక జాతీయ నిధిని రూపొందించి **విద్యార్థులకు వ్యక్తిగత ఆర్థిక సహాయం**, తక్కువ ప్రాతినిధ్యం గల సమూహాల విద్యార్థులకు వనరులను, సౌకర్యాలను అభివృద్ధి చేయడంతోపాటుగా లక్షిత నిధులనూ మద్దతును, జిల్లాలకు, సంస్థలకు కూడా ఈ విధానం ప్రవేశాన్ని కలిగివుంటుంది. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా మద్దతు, జాతీయ సహాయక ఉపాధ్యాయ కార్యక్రమంలోని నియామకాలు, పరిహార సూచనాత్మక సహాయ కార్యక్రమం (రెమెడియల్ ఇన్స్ట్రక్షన్ ఎయిడ్స్ ప్రోగ్రామ్), మధ్యాహ్నం భోజనంతో పాటు అల్పాహారం, ప్రత్యేక (ఇంటర్న్‌షిప్) అవకాశాలు, **సమ్మిళిత విద్యపై పరిశోధన కోసం నిధులివ్వడం** కూడా జరుగుతుంది.

ఎఫ్. పాఠశాల ఉపాధ్యాయులలో మహిళల భాగస్వామ్యం, బాలికలవిద్య విషయంలో ఉన్న **లింగ అసమతుల్యత**ను పరిష్కరించడానికి విద్య, **గిరిజన, కుల, మతం ఆధారిత సమూహాల** విద్య, ఈ వర్గాల పిల్లలకు కేటాయించిన అన్ని ప్రయోజనాలను వారు పొందుకునేలా చూడటం, పట్టణ పేద కుటుంబాల పిల్లల విద్య, **పట్టణ పేద** ప్రాంతాలలో జీవనాన్నిగడపటానికి విద్యార్థులకు సహాయం చేయడం ఇంకా **ప్రత్యేక అవసరాలు**న్న పిల్లల విద్యతో పాటు, **ట్రాన్స్‌జెండర్ పిల్లల**ను నిరంతరం పునరుద్ధరించే దృష్టితో ప్రధాన స్రవంతిలోని పొరుగున ఉన్న పాఠశాలల పిల్లలతో కలిసిపోయేవిధంగా చేర్చటం, పునాది దశ నుండి 12 వ తరగతి వరకు చర్యలు తీసుకోవడం ఈ విధానంలోని ఇతర సచిత్ర జోక్యం.

## 7. పాఠశాల సముదాయాల ద్వారా పాఠశాల విద్యలో పాలన

లక్ష్యం: వనరులను పంచుకోవటానికీ పాఠశాల పాలనను మరింత స్థానికంగా, సమర్థవంతంగా, అందించడానికి పాఠశాలలను పాఠశాల సముదాయాలుగా వర్గీకరించడం జరిగింది.

పాఠశాల సముదాయాల స్థాపన ప్రభుత్వ పాఠశాలలు, ముఖ్యంగా చిన్న పాఠశాలలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న అనేక వనరుల సమస్యలను తగ్గించడానికి సహాయపడుతుంది. బహు ప్రభుత్వ పాఠశాలలను ఒకే సంస్థాగత పరిపాలనా విభాగంలోకి తీసుకోవడం జరుగుతుంది. ఈ పాఠశాలలకు భౌతికంగా వేరే స్థానంలో పునఃస్థాపన అవసరం లేకుండా, విద్యార్థులు వినియోగించుకోడానికి ప్రాప్యత అడ్డంకుల విషయంలో రాజీ పడకుండా సమర్థవంతమైన పరిపాలనా విభాగాలను రూపొందించడంలో ఇది సహాయపడుతుంది.

ఎ. 2023 నాటికి రాష్ట్ర ప్రభుత్వాలు **పాఠశాల బృందాన్ని (గ్రూపు) సముదాయాలు(కాంప్లెక్స్)**గా మారుస్తాయి. అనుసంధానత, ఇతర స్థానిక పరిశీలనలు ఉంటాయి. సమూహ అభ్యాసంలో చాలా తక్కువ నమోదు (ఉదా. < 20 [కంటే తక్కువ విద్యార్థులు]) ఉన్న పాఠశాలల సమీక్ష, పాఠశాలల ఏకీకరణ కూడా ఉంటుంది. అదే సమయంలో, కొలమాన ప్రక్రియలో చర్యల ద్వారా ప్రాప్యత ప్రభావితంకాదు ఉదా. రవాణా సదుపాయం వంటివి ఇప్పటికే ఉన్న పాఠశాలల స్థితిని అంచనా వేయడానికి రాష్ట్రాలకు ఇది ఒక అవకాశంగా ఉంటుంది.

బి. పాఠశాల సముదాయాలు చిన్న పాఠశాలల ఒంటరితనాన్ని విచ్ఛిన్నం చేస్తాయి. ఇంకా వారు కలిసి పనిచేయగలిగే, ఒకరికొకరు **మద్దతునిచ్చుకోగలిగే ఉపాధ్యాయుల, ప్రధానోపాధ్యాయుల** సమాజాన్ని సృష్టిస్తాయి - విద్యాపరంగానూ పరిపాలనాపరంగా కూడా. ప్రభుత్వ పాఠశాల వ్యవస్థకు పాఠశాల సముదాయం ఒక ప్రాథమిక పరిపాలనా విభాగంగా ఉంటుంది.

సి. ఒక పాఠశాల సముదాయం సుమారు 10-20 ప్రభుత్వ పాఠశాలల సమూహాన్ని కలిగి ఉంటుంది, ఇది ప్రారంభ పునాది దశ నుండి 12వ తరగతి (గ్రేడ్) వరకు అనుసంధానించడం/ సమీప భౌగోళిక ప్రాంతంలో విద్యను అందిస్తుంది. మాధ్యమిక పాఠశాల ప్రిన్సిపాల్ ఈ పాఠశాల సముదాయానికి అధిపతిగా ఉంటారు.

డి. ప్రతి పాఠశాల సముదాయం ఒక **పాక్షిక- స్వయంప్రతిపత్తిగల విభాగం** అవుతుంది. ఇది పునాది దశ నుండి 12వ తరగతి(గ్రేడ్) వరకు ఒక మాధ్యమిక పాఠశాల (9-12వతరగతి(గ్రేడ్) వరకు) కలుపుకొని

ఉంటుంది. దాని పరిసరాల్లో ప్రాథమిక/సిద్ధపాటు, మాధ్యమిక పాఠశాల విద్యను అందించే అన్ని ప్రభుత్వ పాఠశాలలను కలిగి ఉంటుంది.

ఇ. పాఠశాల సముదాయాలలో పాఠశాలలను సమూహపరచడం ద్వారా విషయ(సబ్జెక్టు) ఉపాధ్యాయులు, క్రీడలు, సంగీత, కళా ఉపాధ్యాయులు, సలహాదారులు, సామాజిక కార్యకర్తలతో సహా **పాఠశాలల్లో వనరుల పంపకాన్ని ప్రోత్సహిస్తుంది.** అంతేగాకుండా ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, ఐసిటి పరికరాలు, సంగీత వాయిద్యాలు, క్రీడా పరికరాలు, క్రీడా రంగాలు మొదలైన భౌతిక వనరులను కూడా చక్కగా వ్యవస్థీకృతం చేయడానికి, దానితోపాటుగా ఇది ప్రజా వనరులను, సౌకర్యాలను పూర్తి స్థాయిలో వాడుకోవటానికి దారితీస్తుంది.

ఎఫ్. ప్రారంభ మూడేళ్ల పునాది విద్యను అందించే పాఠశాలలు, వృత్తి విద్య, వయోజన విద్యను అందించే సంస్థలు, ఉపాధ్యాయ సహాయక సంస్థలు, బాగా అనుసంధానించబడిన భౌగోళిక ప్రాంతంలో ఉండి ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు సహాయపడే విధంగానూ వారి పనిలో ఒకరికొకరు మద్దతునిచ్చుకోడానికి ఉపయోగపడే ఒక **పొందికగల విద్యా సౌకర్యాల సమితి**ని సృష్టించడం దీని లక్ష్యం. జిల్లాలోని ఉన్నత విద్యా సంస్థ కూడా సహాయాన్ని అందిస్తుంది (ఉదా. ఉపాధ్యాయ వృత్తిపరమైన అభివృద్ధికి తోడ్పడుతుంది).

జి. ప్రతి సముదాయం కోసం సమగ్ర **ఉపాధ్యాయ అభివృద్ధి ప్రణాళిక** రూపొందించడం, అభ్యాస సమాజాలను స్పృహతో అభివృద్ధి పొందించడం, ఇవి వారపు సమావేశాలు, ఉపాధ్యాయ అభ్యాస కేంద్రాలు వంటి ప్రక్రియల ద్వారా నిలదొక్కుకోగలగటం జరుగుతుంది. దీనికి అదనంగా, సెమినార్లు, తరగతిగదిలో పర్యవేక్షణ సందర్శనలువంటివి, ఇతర వృత్తిపరమైన అభివృద్ధి పద్ధతులు అందించబడతాయి. విద్యా, ఉపాధ్యాయ సహాయక వ్యవస్థ జిల్లా విద్యా, శిక్షణా సంస్థలతోనూ బ్లాకు, సముదాయ వనరు కేంద్రాలను కలుపుకొని పాఠశాల సంక్లిష్ట వ్యవస్థకు సమలేఖనం చేయబడుతుంది.

ఎచ్. ప్రతి పాఠశాల సముదాయంలో **పాఠశాల సముదాయ నిర్వాహక కమిటీ** (స్కూల్ కాంప్లెక్స్ మేనేజ్‌మెంట్ కమిటీ) ఉంటుంది. దీనిలో అన్ని పాఠశాలల ప్రతినిధులతో పాటు, కాంప్లెక్స్‌కు అనుసంధానించబడిన ఇతర సంస్థలు - వయోజన విద్యా కేంద్రం, సముదాయ వనరుకేంద్రం (క్లస్టర్ రిసోర్స్ సెంటర్) మొదలైనవి ఉంటాయి. రాష్ట్రంతోను, దాని సంస్థలతో పాఠశాల తరపున ఐక్యం చేసుకోవడానికి ఈ కమిటీకి అధికారం ఉంటుంది. ఇది ఉపాధ్యాయుల పనితీరు నిర్వహణలో ప్రధాన పాత్ర పోషిస్తుంది.

ఐ. వ్యక్తిగత పాఠశాలలు తమ ప్రణాళికలను అభివృద్ధి చేస్తాయి, ఇవి **పాఠశాల సముదాయ ప్రణాళిక**ను రూపొందించడానికి ఉపయోగపడతాయి. వీటిని పాఠశాల విద్యా శాఖ ఆమోదిస్తుంది. ప్రతి జిల్లాకు పాఠశాల వ్యవస్థ పర్యవేక్షణకు. వాటి పనితీరు, సాధికారత ఈ రెండింటికీ **జిల్లా విద్యా మండలి / జిల్లా శిక్ష పరిషత్** ఉంటుంది.

## 8. పాఠశాల విద్య నియంత్రణ

**లక్ష్యం:** సమగ్రత, పారదర్శకతను, విద్యా ఫలితాలను నిరంతరం మెరుగుపరచడం, నాణ్యతని పోషించడం, ఆవిష్కరణలను పెంపొందించుకొనే హామీ ఇవ్వడానికిడానికీ భారతదేశ పాఠశాల విద్యా వ్యవస్థ ఒక ప్రభావపూరితమైన నియంత్రణ, పారదర్శకతల ద్వారా అధికారిక గుర్తింపును నిర్ధారించే సమర్థవంతమైన విధానాలకు బలాన్ని కలుగజేస్తుంది.

విద్యా వ్యవస్థ మెరుగుదలకు ఈ నియంత్రణ ఒక యంత్రంలా ఉపయోగపడుతుంది. భారతీయ పాఠశాల విద్యవ్యవస్థను బలోపేతం చేస్తుంది.

ఎ. ఆసక్తి సంఘర్షణలను తొలగించడానికి పాఠశాలల నియంత్రణ కార్యకలాపాల (సేవల అందుబాటు)ను ప్రత్యేక సంస్థలు నిర్వహిస్తాయి. **విధాన నిర్ణయం, నియంత్రణ, కార్యకలాపాలు, విద్యా విషయాలకు ఒక స్పష్టమైన, ప్రత్యేక వ్యవస్థలు ఉంటాయి.**

బి. ప్రతి రాష్ట్రానికీ పాక్షిక-న్యాయ హోదా కలిగిన ఒక స్వతంత్ర **రాష్ట్ర వ్యాప్త నియంత్రణ సంస్థ**ను సృష్టించడం జరుగుతుంది దీనిని రాష్ట్ర పాఠశాల నియంత్రణ సంస్థ అని పిలుస్తారు. మొత్తం రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాల వ్యవస్థ కార్యకలాపాలన్నీ పాఠశాల విద్యా డైరెక్టరేట్ నిర్వహిస్తుంది.

సి. **పాఠశాల నాణ్యత అంచనా ఒక అధికారిక గుర్తింపు వ్యవస్థ** ద్వారా జరుగుతుంది. ఇది అ వ్యవస్థ రూపురేఖ పాఠశాల నాణ్యత అంచనా ద్వారా తెలియజేసిన దానిని బట్టి ఈ నియంత్రణ ఆధారపడి ఉంటుంది. రూపురేఖ ప్రాథమిక పారామితులను మాత్రమే పరిష్కరిస్తుంది. క్రమంగా పాఠశాలను ప్రారంభించడానికి ఇస్తుంది. అయితే, పాఠశాలలు స్వీయ-పరీక్షను కలిగివుండడంతోపాటుగా ఒక తనిఖీ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ ప్రక్రియ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు రెంటికీ వర్తిస్తుంది.

డి. నియంత్రణ అమలు ప్రస్తుత విధానం ద్వారా నడపబడదు; దానికి బదులుగా, అందుబాటులోవున్న లోని పాఠశాలలకు సంబంధించిన సమాచారం అంతటిని బట్టి తల్లిదండ్రులు **వాస్తవిక నియంత్రణదారులు** అవుతారు.

ఇ. రాష్ట్రంలో ప్రమాణాల అమరిక, పాఠ్యాంశాలతో సహా విద్యా విషయాలకు సంబంధించినవన్నింటికీ రాష్ట్ర విద్యా పరిశోధనా శిక్షణా మండలి నేతృత్వం వహిస్తుంది. ఈ ప్రయోజనం కోసం అర్థవంతమైన రీతిలో పరీక్షలను పాఠశాల వదిలివేసే దశలోని విద్యార్థుల సామర్థ్యాలను నిర్ధారించడానికి రాష్ట్రంలోని ధృవీకరణ

బోర్డు/ పరీక్షలు నిర్వహిస్తాయి. అయినప్పటికీ, పాఠ్యాంశాలను నిర్ణయించడంలో (పాఠ్య పుస్తకాలతో సహా) వారికి పాత్ర ఉండదు.

ఎఫ్. **ప్రైవేట్ దాతృత్వ పాఠశాల**లను తప్పని సరిగా ప్రోత్సహించాలి నియంత్రణ అధికభారం నుండి విముక్తి పొందాలి; అదే సమయంలో, పాఠశాలలను ఒక వాణిజ్య సంస్థలుగా నడపడానికి ప్రయత్నించే ప్రైవేట్ నిర్వాహకులు (ఆపరేటర్లు) ఆగిపోతారు.

జి. ఒకే నియమాలతో **ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు** ఒకే ప్రమాణాలు, ప్రక్రియలపై నియంత్రించడం, ప్రైవేటు దాతృత్వ కార్యక్రమాలతో పాటుగా ప్రభుత్వ ఉత్సాహభరితమైన ప్రైవేట్ పాఠశాలలను ప్రోత్సహించేలా చేస్తుంది.

ఎచ్. స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ప్రతి రాష్ట్రానికి ఒక **పాఠశాల నాణ్యత అంచనా, అధికార గుర్తింపు రూపురేఖ**ను అభివృద్ధి చేస్తుంది. అధికార గుర్తింపు వ్యవస్థ ఆధారంగా పాఠశాలల నియంత్రణ కోసం రాష్ట్ర నియంత్రణ అధికార గుర్తింపు శాఖను ఉపయోగించుకోవడం జరుగుతుంది.

ఐ. పాఠశాలలు, పాఠశాల వ్యవస్థలు పాఠ్యాంశాలను ఎన్నుకునే సౌలభ్యాన్ని కలిగి ఉంటాయి. వీటిని జాతీయ / రాష్ట్ర పాఠ్య ప్రణాళిక రూపురేఖ(ల) తో అనుసంధానించాలి.
జె. అన్ని వ్యవస్థలు, సంస్థలు వాటి వార్షిక, మధ్యకాలిక (3-5 సంవత్సరాల) ప్రణాళికలను అభివృద్ధి చేస్తాయి. అత్యున్నత పాలక వ్యవస్థతో ద్వారా ఒక క్రమబద్ధమైన సమీక్షా ప్రక్రియా విధానాన్ని ఒకస్థానంలో ఉంచడం జరుగుతుంది.

కె. నేషనల్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ కౌన్సిల్ విద్యార్థుల అభ్యాస స్థాయిలపై నమూనా ఆధారిత **జాతీయ సాధన సర్వే** నిర్వహిస్తుంది. జనాభా గణన ఆధారిత రాష్ట్ర మదింపు సర్వేను రాష్ట్రాలు కూడా కొనసాగించవచ్చు.

ఎల్. **విద్యా హక్కు** చట్టబద్ధప్రాతిపదిక అయినందువలన పాఠశాల నియంత్రణ, పాలనలను **సమీక్షించడం** జరుగుతుంది. అలాగే తగు రీతిలో ఈ విధానానికి **మార్పులు చేర్పులు** చేసి, అభ్యాసాల ఆధారంగా చట్టబద్ధమైన మెరుగుదలలను దీనిలో అంతర్భాగం చేయడం జరుగుతుంది.

# ఉన్నత విద్య

# 1. నూతన సంస్థాగత నిర్మాణం

**లక్ష్యం:** ఉన్నత విద్యావ్యవస్థను పునరుద్ధరించండి. దేశవ్యాప్తంగా ప్రపంచ స్థాయి సంస్థలను సృష్టించండి - 2035 నాటికి స్థూల నమోదు నిష్పత్తిని కనీసం 50% కి పెంచడం.

ఉన్నతవిద్యలో ఒక కొత్తదృష్టితోకూడిన నిర్మాణంకోసం అనంతమైన చక్కటి వనరులతో కూడిన, శక్తివంతమైన బహుశాస్త్రవిషయ (మల్టిడిసిప్లినరీ) సంస్థలతో నిర్వహించబడింది. ప్రస్తుతం ఉన్న 800 విశ్వవిద్యాలయాలు, 40,000 కళాశాలలు మొత్తం కలిసి సుమారు 15,000 అద్భుతమైన వ్యవస్థలుగా రూపొందుతాయి.

ఎ. ఈ నూతన ఉన్నతవిద్యా నిర్మాణం **భారీ చక్కటి వనరులతో కూడిన, శక్తివంతమైన బోధన, పరిశోధన కోసం స్వయంప్రతిపత్తి కలిగిన బహుశాస్త్రవిషయ** సంస్థలు, బలమైన విద్యా సంఘాలను నిర్మించటం వాటిని అందుబాటులో ఉంచి వాటి సామర్థ్యాన్ని గణనీయంగా విస్తరింపజేయటం జరుగుతుంది. అన్ని ఉన్నత విద్యా సంస్థలు బహుశాస్త్రవిషయ (మల్టీడిసిప్లినరీ) సంస్థలుగా మారతాయి. విభాగాలవారిగా వివిధ రంగాలలో బోధనా కార్యక్రమాలు ఉంటూ, అద్భుతమైన సంస్థలుగా ఏకీకృతం చేయబడతాయి.

బి. చూసే దృష్టిలో వ్యత్యాసం ఆధారంగా **మూడురకాల సంస్థలు** ఉంటాయి - ఇవన్నీ కూడ ఎక్కువ నాణ్యత కలిగినవే.

- మొదటి రకం: ఇది అన్ని స్థాయిలలో ప్రపంచ స్థాయి పరిశోధన, అధిక నాణ్యతగల బోధనపై దృష్టి పెడుతుంది.
- రెండవ రకం: పరిశోధనకు గణనీయమైన సహకారంతో విభాగాలవారిగా అధిక నాణ్యతగల బోధనపై దృష్టి పెడుతుంది.
- మూడవ రకం: అండర్‌గ్రాడ్యుయేట్ విద్యపై దృష్టి సారించిన విభాగాలలో అధిక నాణ్యతగల బోధనపై దృష్టి పెడుతుంది.

సి. ఇదివరకే ఉన్న సంస్థలను ఏకీకృతం చేయడం, కొత్త వాటిని నిర్మించడం ద్వారా ఈ విద్యావిధాన పునర్నిర్మాణం ఒక క్రమపద్ధతిలో ఆలోచనాత్మకంగా జేయడం జరుగుతుంది. విద్యలో ఈ కొత్త సంస్థాగత నిర్మాణాన్ని ప్రోత్సహించడానికి **మిషన్ నలంద, మిషన్ తక్షశిల** ప్రారంభించబడతాయి. కొన్ని పేస్ సెట్టింగ్ సంస్థలు, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ లిబరల్ ఆర్ట్స్/ బహుశాస్త్రవిషయ విద్య, పరిశోధన కలిగిన విశ్వవిద్యాలయాలు ఈ మిషన్లలో భాగంగా ఏర్పాటు చేయడం జరుగుతుంది.

డి. అన్ని సంస్థలు **విశ్వవిద్యాలయాలు**గాను లేదా **డిగ్రీ మంజూరు చేసే స్వయంప్రతిపత్తి కళాశాలలు**గా రూపొందుతాయి.

ఇ. ప్రజల ఉన్నతస్థాయిని పెంపొందించటానికీ, శక్తినిచ్చేందుకు **గణనీయమైన ప్రభుత్వ పెట్టుబడులు** ఉంటాయి.అదేవిధంగా న్యాయమైన, పారదర్శక వ్యవస్థ ద్వారా విద్య అందుబాటులో ఉంటుంది.

ఎఫ్. **వెనుకబడిన భౌగోళిక ప్రాంతాల్లో** అధికనాణ్యత గల విద్యాసంస్థల అభివృద్ధికోసం ప్రాధాన్యతనివ్వడం.

జి. ఈ కొత్త సంస్థాగతనిర్మాణం వృత్తిపరమైన రంగాలతోసహా అన్ని రంగాలను కలిగి ఉంటుంది.

## 2. అధిక నాణ్యతగల ఉదారవిద్యపై దృష్టి పెట్టడం

**లక్ష్యం:** ఎంచుకున్న విభాగాలు, రంగాలలో కఠినమైన ప్రత్యేక విషయాలతో, విద్యార్థులందరి సమగ్రాభివృద్ధికి పునాదిగా మరింత ఊహాత్మక, విస్తృత ఆధారిత ఉదారవిద్యవైపు వెళ్ళవలసి ఉంటుంది.

అన్ని అండర్‌గ్రాడ్యుయేట్ కార్యక్రమాలు ఉదార విద్యా లక్షణాలతోటి ఈ విధానం ఉంటుంది. ఇది సంపూర్ణ అభివృద్ధికి ఒక పునాదిగా ఉంటుంది. ఇది ఊహాత్మకంగానూ సౌలభ్యంగల పాఠ్యప్రణాళిక నిర్మాణాలతో సృజనాత్మక కలయికలుగల విషయాల అధ్యయనం, బహుళ ప్రవేశ, నిష్క్రమణ పాయింట్లతోనే సమీకృత కార్యక్రమాలు, కఠిన ప్రత్యేక విషయాలను, రంగాలను ఎంపిక చేసుకొని విధంగా వీటిని అందిస్తుంది.

ఎ. **ఉదారవిద్య** బహుశాస్త్రవిషయాలను చేర్చుకుని ఉంది. రాజ్యంగ విలువలను అభివృద్ధిపరచడం దీని ఉద్దేశం. అవే ఉన్నత విద్యకు ఆధారితం.

బి. ఇందులో భాగంగా ఈ కేంద్రం ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నమూనా, ప్రమాణాలపై విద్య , పరిశోధన విశ్వవిద్యాలయాలుగా పది ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ లిబరల్ ఆర్ట్స్/బహుశాస్త్రవిషయ ఏర్పాటు చేస్తుంది. ఇది అతి ముఖ్యమైన జీవన సామర్థ్యాలను కలుగ జేస్తుంది. విషయం పై తీవ్ర అవగాహన సామాజిక నైతికతల కూర్పుతో నిండి ఉంటుంది. ఇది దేశవ్యాప్తంగా అండర్‌గ్రాడ్యుయేట్ స్థాయిలన్నింటికి ఇదే విధానం. వృత్తిపరనైపుణ్య, వృత్తిపరక్షేత్రాలతోపాటుగా ఇతర కార్యక్రమాలు, క్షేత్రాలకు ఇదే విధానం.

సి. **ఊహాత్మక, సౌకర్యవంతమైన పాఠ్యనిర్మాణాలు అధ్యయనం**లో సృజనాత్మక భాగస్వామ్యాన్ని ప్రారంభిస్తాయి. అధ్యయన విభాగాలు విద్యార్థుల కోసం బహుళ ఉపయోగకరమైన ప్రవేశ/నిష్క్రమణ, అంశాలను అందిస్తాయి, తద్వారా ప్రస్తుతం ప్రబలంగా ఉన్న కఠినమైన సరిహద్దులను కూల్చివేసి, జీవితకాల అభ్యాసానికి అవకాశాలను సృష్టిస్తుంది. గ్రాడ్యుయేట్ (స్నాతకోత్తర, డాక్టోరల్) స్థాయి విద్య కఠినమైన పరిశోధన-ఆధారిత ప్రత్యేకతను అందిస్తుంది.

డి. అండర్‌గ్రాడ్యుయేట్ డిగ్రీ 3 లేదా 4 సంవత్సరాల వ్యవధిలో సంస్థలు అందించవచ్చు.ఈ కాలంలో **బహుళ నిష్క్రమణ ఐచ్ఛికాలు**, తగిన ధృవీకరణతో, 2 సంవత్సరాల అధ్యయనం పూర్తి చేసిన తర్వాత, ఒక విభాగం లేదా రంగంలో (వృత్తి, వృత్తిపరమైన ప్రాంతాలతో సహా) ఒక అధునాతన డిప్లొమా లేదా 1 సంవత్సరం పూర్తయిన తర్వాత ఒక సర్టిఫికేట్‌ను అందిస్తుంది.

ఇ. 4 సంవత్సరాల ఉదారవిద్య కార్యక్రమం దాని పరిధిలో విద్యార్థులకు పూర్తి స్థాయి అనుభవాన్ని పొందే అవకాశాన్ని కల్పిస్తుంది. దీనిని ఎంపిక చేసుకున్న మేజర్ లేదా మైనర్‌లను బట్టి **బ్యాచిలర్ ఆఫ్ లిబరల్ ఆర్ట్స్** అని పిలుస్తారు. మైనర్లకు 3 సంవత్సరాల ప్రోగ్రాం బాచిలర్స్ డిగ్రీని అందిస్తుంది. విద్యార్థులు పరిశోధనలు చేస్తూపోతే రెండు ప్రోగ్రాంలలోనూ గౌరవడిగ్రీని పొందవచ్చు.

ఎఫ్. ఈ తరహా వృత్తిపరమైన (ఉదా: ఉపాధ్యాయ విద్య, ఇంజినీరింగ్, వైద్య విద్య, చట్ట విద్య మొదలైనవి) స్రవంతులు అండర్‌గ్రాడ్యుయేట్ డిగ్రీకి 4 సంవత్సరాల వ్యవధి (లేదా అంతకంటే ఎక్కువ) మాత్రమే ఉండవచ్చు.

జి. ఇందులో వ్యవస్థలన్నీ మాస్టర్స్ ప్రోగ్రామ్‌ల విభిన్న రూపకల్పనలను అందించే సౌలభ్యాన్ని కలిగి ఉంటాయి. 3 సంవత్సరాల అండర్‌గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌ను పూర్తి చేసిన వారికయితే పరిశోధన కోసం పూర్తిగా అంకితమైన రెండవ సంవత్సరంతో 2 సంవత్సరాల ప్రోగ్రామ్‌తో సమీకృత 5 సంవత్సరాల మాస్టర్స్ డిగ్రీ కావచ్చు. ఇలా 4 సంవత్సరాలు హానర్స్ అండర్‌గ్రాడ్యుయేట్ పూర్తిచేసిన విద్యార్థుల కోసం 1 సంవత్సరం మాస్టర్స్ డిగ్రీ ఉంటుంది.

హెచ్. పిహెచ్.డి చేయడానికి మాస్టర్స్ డిగ్రీ లేదా హానర్స్ తో 4 సంవత్సరాల అండర్‌గ్రాడ్యుయేట్ డిగ్రీ ఉంటే చాలు. ఎం.ఫిల్. ప్రోగ్రామ్ నిలిపివేయడమవుతుంది.

## 3. అనుకూలమైన అభ్యాస వాతావరణాన్ని సృష్టించడం

**లక్ష్యం:** ఆనందకరమైన, కఠినమైన ప్రతిస్పందించే పాఠ్యప్రణాళిక, ఆకర్షణీయమైన సమర్థవంతమైన బోధన, అభ్యాసాన్ని పూర్తిస్థాయి వినియోగం. విద్యార్థుల సమగ్రాభివృద్ధికి శ్రద్ధతోకూడిన మద్దతు ఉండేలా చూడడం.

ఉన్నతవిద్య పాఠ్యప్రణాళిక, బోధన వాస్తవాలు, యాంత్రిక విధానాలను నేర్చుకోవడం నుండి దూరంగా ఉంటుంది. ప్రజాస్వామ్యంలో యువత చురుకైన పౌరులుగా, ఏ రంగంలోనైనా విజయవంతమైన వారిగా తీర్చిదిద్దుతుంది.

ఎ. శక్తివంతమైన, కఠినమైన పాఠ్యాంశాల అభివృద్ధికి **జాతీయ ఉన్నతవిద్యా అర్హత రూపురేఖ** మార్గనిర్దేశం చేస్తుంది. ఇది డిగ్రీ /డిప్లొమా/ధృవీకరణతో సంబంధం ఉన్న అభ్యాస ఫలితాలను, వివిధ రంగాలలో, విభాగాలలో అందించబడుతుంది. విద్య/వృత్తిపరమైన రంగాలలో సమానత్వం, చైతన్యాన్ని నిర్ధారించడానికి ఈ ముసాయిదా జాతీయ నైపుణ్యాల అర్హత ముసాయిదాతో సమలేఖనం చేయబడుతుంది.

బి. **ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్** సవరించడానికి, మెరుగుపరచుటకు అనుమతించి, నిపుణులుగా దోహదపడటానికి సహాయపడుతుంది.

సి. సమర్థవంతమైన బోధన పద్ధతుల ద్వారా ఉత్తేజపరిచే అభ్యాస అనుభవాలు అందించడం. విద్యార్థులందరికీ సామాజిక అనుభంధంకోసం అర్థవంతమైన అవకాశాలు కూడా కల్పించడం. విద్యార్థులను విద్యాపరమైన అంశాలపై మాత్రమే కాకుండా విస్తృత సామర్థ్యాలు, వైఖరిపై కూడా అంచనా వేయడం జరుగుతుంది.

డి. విద్యార్థులకు సహకారం అందించడానికి **విద్యా, ఆర్థిక, భావోద్వేగపరమైన మద్దతు**ను తెలపడం.అవి మంచి ఫలితాలను పొందేటట్లు చేయడం జరుగుతుంది.

ఇ. **సార్వత్రిక విద్య, దూరవిద్య**లను విస్తరించడం జరుగుతుంది. తద్వారా స్థూల నమోదు నిష్పత్తిని 50% కి పెంచడం, ఆన్‌లైన్ డిజిటల్ రిపోజిటరీ, పరిశోధనకు నిధులు, మెరుగైన విద్యార్థి సేవలు, మార్క్స్ క్రెడిట్-ఆధారిత గుర్తింపు మొదలైన చర్యలలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇది అత్యధిక నాణ్యతగల తరగతి ప్రోగ్రామ్‌లతో సమానంగా ఉండేలా తీసుకోబడుతుంది.

ఎఫ్. ఈ సంస్థాగతమైన భాగస్వామ్యం ద్వారా విద్య **అంతర్జాతీయీకరణ** సులభతరం అవుతుంది. పరస్పర సహాయ సహకారాలతో విద్యార్థి, అధ్యాపకుల చైతన్యం వృద్ధి చెందుతుంది. తద్వారా ఎంపిక చేసిన భారతీయ విశ్వవిద్యాలయాలలో ఇంటర్-యూనివర్శిటీ సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ ఏర్పాటు చేయడం జరుగుతుంది.

## 4. శక్తివంతమైన, కార్యదక్షత కలిగిన సమర్థవంతమైన అధ్యాపకులు

**లక్ష్యం:** అధిక సామర్థ్యం, కచ్చితమైన నిబద్ధతతో అనుభవజ్ఞులైన అధ్యాపకులు, బోధన, పరిశోధనలలో శక్తివంతంగా రాణించడం.

అధ్యాపకుల నాణ్యత, నిబద్ధతలే ఉన్నత విద్యాసంస్థల విజయానికి అత్యంత ప్రధానం. ఈ విధానం అధ్యాపకులను ఉన్నతవిద్యకు ఆయువుపట్టుగా పనిచేస్తుంది.

ఎ. అన్ని కార్యక్రమాలు, సమావేశాలకు తగిన మైదానం, విద్యార్థుల-ఉపాధ్యాయుల మధ్య ఆశించిన నిష్పత్తి (30:1 మించకుండ), తగిన సామర్థ్యం ప్రతి సంస్థ కలిగివుండాలి.

బి. తాత్కాలిక, ఒప్పంద (కాంట్రాక్టు) సిబ్బంది విధానాన్ని వెంటనే రద్దు చేయాలి.

సి. అధ్యాపక నియామకాలు విద్యా విషయ నిపుణుల ఆధారంగా జరగాలి. బోధన సామర్థ్యం, ప్రజాసేవ కోసం అందించడం.

డి. 2030 నాటికి ప్రైవేటు కళాశాలలతోపాటు మొత్తం కళాశాలలోని అన్ని పనులను పూర్తిచేయడానికి సామర్థ్యం కలిగిన శాశ్వతమైన ఉద్యాగవిధానాన్ని ప్రవేశపెట్టాలి.

ఇ. విషయాలవారీ కోర్సులకు పాఠ్యాంశ ఎంపికలు చేయడానికి అధికారం ఇవ్వబడుతుంది. అలాగే స్వేచ్ఛాయుత పరిశోధన చేయడానికి అవకాశం ఉంటుంది.

ఎఫ్. అన్ని సంస్థలు అధ్యాపకుల కోసం నిరంతర వృత్తిపరమైన అభివృద్ధి ప్రణాళికను అభివృద్ధి చేస్తాయి. దాని అమలుకోసం విధానాన్ని నిర్ణయించాలి. ఈ ప్రణాళికలో క్షేత్రస్థాయిలో సామర్థ్యం అభివృద్ధి, బోధన సామర్థ్యాలు, పరిశోధన, అభ్యాసానికి సహకారం ఉంటుంది.

జి. అధ్యాపక నియామకం, అభివృద్ధి భవిష్యత్ పురోగతి, వేతనాల నిర్వహణ ప్రతి సంస్థ సంస్థాగత ప్రణాళికలో భాగం.

## 5. సాధికారపాలన, స్వయం ప్రతిపత్తి

**లక్ష్యం:** సమర్ధవంతమైన, నైతికతతో కూడిన నాయకత్వంతో స్వతంత్రతను, స్వయంపాలనను ఉన్నత విద్యాసంస్థలు కలిగి ఉండడం.

అధిక నాణ్యతగల విద్య, పోషక సంస్కృతిలో భాగంగా పరిశోధన అభివృద్ధిని సాధించే మేధోవిజ్ఞానాన్ని అందించడం. ఉన్నత విద్యా సంస్థల పాలన ఈ సంస్కృతిని నిర్ధారిస్తుంది.

ఎ. ఉన్నత విద్యాసంస్థలు స్వయం ప్రతిపత్తిగల **స్వతంత్ర బోర్డుల** ద్వారా పాలించబడతాయి. విద్య, వీటి పరిపాలన పూర్తిగా స్వయం ప్రతిపత్తి గలది. బోర్డు, చైర్, వైస్ ఛాన్సలర్/చీఫ్ ఎగ్జిక్యూటివ్ నియామకంలో రూపకల్పనలో ప్రభుత్వ జోక్యం కూడా ఉండదు. బయటి జోక్యాన్ని తీసివేయటం జరుగుతుంది. సంస్థకు ఉన్నతస్థాయి వ్యక్తుల అవసరాన్ని బట్టి వారిని ఆహ్వానిస్తుంది.

బి. అన్ని ఉన్నత విద్యాసంస్థలు **స్వయం ప్రతిపత్తి కలిగిన స్వయంపరిపాలక సంస్థలు**గా మారతాయి. అనుబంధ సంస్థల అభ్యాసం నిలిపివేయబడుతుంది. అనుబంధ కళాశాలలు, స్వతంత్ర డిగ్రీ ఉత్తీర్ణత కళాశాలలు, అనుబంధ విశ్వవిద్యాలయాలు అభివృద్ధి చేయడానికి బలమైన బహుశాస్త్రవిషయ (మల్టీడిసిప్లినరీ) సంస్థల అభివృద్ధి జరుగుతుంది.

సి. **ప్రైవేటు, ప్రభుత్వ సంస్థల** క్రమబద్ధీకరణ పాలన **సమానంగా** ఉంటుంది. విద్య వ్యాపారంగా మారడం ఆగిపోతుంది. సమాజానికి మేలుజరిగే విద్యా ప్రయత్నాలు ప్రోత్సహించబడతాయి.

డి. **వ్యవస్థ స్వయంప్రతిపత్తిని పొందుతుంది** – దాని సంస్కృతి, నిర్మాణం, యంత్రాంగాలు. అధ్యాపకులు బోధనలో స్వేచ్ఛను కలిగివుంటారు. విద్యార్థుల విషయ పరిజ్ఞానం తెలిసి పరిశోధనలతో సహా విద్యయిక స్వేచ్ఛ, పాఠ్యశక్తి సాధికారత ఉంటుంది. సంస్థలకు పరిపాలన, విద్యా స్వయంప్రతిపత్తి ఉంటుంది. కార్యక్రమాలను ప్రారంభించడం, అమలు చేయడం, పాలన ప్రజల నిర్వహణ వ్యవస్థలతో సహా వారి అంతర్గత వ్యవస్థలను అభివృద్ధి చేసే స్వేచ్ఛను ఇది కలిగివుంటుంది. ఉన్నత విద్యాసంస్థలు స్వయంప్రతిపత్తి, స్వతంత్ర , స్వయం పాలక సంస్థలుగా అభివృద్ధి చేయబడతాయి.

## 6. నియంత్రణ వ్యవస్థ పరిణామం

**లక్ష్యం:** ఉన్నత విద్యలో ప్రజాశక్తిని ప్రోత్సహించడానికి ప్రభావపూరితమైన సమర్థవంతమైన స్పందనాత్మక నియంత్రణ క్రమం, నైపుణ్య ప్రోత్సాహాన్ని కలిగి ఉండడం.

సుపరిపాలనతో పాటు ప్రజల సంతోషం, న్యాయం, విశిష్టత, ఆర్థిక స్థిరత్వం, సాధ్యతగల నియంత్రణ కచ్చితంగా ఉంటుంది.

ఎ. ప్రామాణిక అమరిక, నిధులు, అధికారికగుర్తింపు, నియంత్రణ విధులు ఉంటాయి. స్వతంత్ర సంస్థలచేత వేరుచేసి, నిర్వహించడం జరుగుతుంది. శక్తి, ఏకాగ్రత, ఆసక్తి, సంఘర్షణలను తొలగిస్తుంది.

బి. జాతీయ ఉన్నత విద్య నియంత్రణాధికారం ఒక్కటే ఉన్నతవిద్యకంతటికీ నియంత్రణ కలిగి ఉంటుంది. వృత్తి విద్యతో సహా ఉన్నత విద్య, ప్రస్తుత అన్ని నియంత్రణ సంస్థలు ప్రొఫెషనల్ స్టాండర్డ్ సెట్టింగ్ బాడీలుగా రూపాంతరం చెందుతాయి.

సి. ప్రస్తుత యూనివర్సిటి గ్రాంట్ కమీషన్ ఉన్నత విద్యా నిధుల మండలి (హైయర్ ఎడ్యుకేషన గ్రాంట్స్ కౌన్సిల్) గా మారుతుంది.

డి. సాధారణ విద్యా మండలి (జనరల్ ఎడ్యుకేషన్ కౌన్సిల్) ఏర్పాటు చేయబడుతుంది, జాతీయ ఉన్నత విద్య రూపురేఖని అభివృద్ధి చేస్తుంది. విద్య అర్హతలు గ్రాడ్యుయేట్ లక్షణాలను నిర్వచించడానికి ముసాయిదా అంటే ఉన్నత విద్య కోసం ఆశించిన ఫలితాలు రాబట్టడం జరుగుతుంది.

ఇ. ప్రాథమిక పరిమితులపై అధికారికగుర్తింపు, నియంత్రణకు ఆధారమవుతుంది. నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ వంటి అధికారిక గుర్తింపు సంస్థల వ్యవస్థను అభివృద్ధి చేస్తుంది. ఇది ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తుంది.

ఎఫ్. **ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత విద్యా స్థాయికి సాధారణ నియంత్రణ పాలన** ఉంటుంది. **విద్యా సంస్థలు, ప్రైవేట్ లోకోపకార చొరవ ప్రోత్సహించ**బడుతుంది.

జి. ఉన్నత విద్యా రాష్ట్ర విభాగాలు విధాన స్థాయిలో పాల్గొంటాయి; రాష్ట్ర ఉన్నత విద్య కౌన్సిల్స్ తోటివారి సహకారం, ఉత్తమ అభ్యాస భాగస్వామ్యాన్ని సులభతరం చేస్తాయి.

# ఉపాధ్యాయ విద్య

## 1. నిర్దిష్టమైన ఉపాధ్యాయసిద్ధపాటు

**లక్ష్యం:** ఉపాధ్యాయ వ్యవస్థని కళాశాలలో, విశ్వవిద్యాలయాలలో బహుశాస్త్ర విషయ విద్యావ్యవస్థగానూ మార్చడం. పాఠశాల ఉపాధ్యాయులందరికీ కనీస అర్హతగా నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ బ్యాచిలర్ డిగ్రీని ఏర్పాటు చేయడం, ఉపాధ్యాయులకు విషయం (కంటెంట్) బోధన, అభ్యాసనలలో అత్యున్నత నాణ్యమైన శిక్షణనిచ్చేలా హామీ ఇవ్వడం జరుగుతుంది.

బోధన అనేది నైతికంగా, మేధోపరంగా డిమాండ్ చేసే వృత్తిక కొత్త ఉపాధ్యాయులకు కఠినమైన సిద్ధపాటు శిక్షణ అవసరం. సాధన చేసే ఉపాధ్యాయులకు నిరంతర వృత్తిపరమైన అభివృద్ధి, విద్యా, వృత్తిపరమైన మద్దతు అవసరం.

ఎ. నిర్దిష్టమైన ఉపాధ్యాయ సిద్ధపాటు లక్ష్యం: ఉపాధ్యాయ విద్య వ్యవస్థని పాఠశాల ఉపాధ్యాయులందరికీ కనీస అర్హతగా నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ బ్యాచిలర్ డిగ్రీని ఏర్పాటు చేయడం, ఉపాధ్యాయులకు విషయం బోధన, అభ్యాసనలో అత్యున్నత నాణ్యమైన శిక్షణనిచ్చేలా హామీ ఇవ్వడం జరుగుతుంది. ఉపాధ్యాయుల తయారీకి కార్యక్రమం ఎడ్యుకేషన్ ఆఫ్ బ్యాచిలర్ ఇంటిగ్రేటెడ్ బహుళ విషయ సంస్థలు ఒక అండర్ గ్రాడ్యుయేట్ అధ్యయనంగా ఉపాధ్యాయ సిద్ధపాటు కోర్సులు ఉంటాయి. ప్రత్యేక దశ విషయ ప్రత్యేక కార్యక్రమ ఉంటుంది. ఇది ప్రీస్కూల్ నుండి సెకండరీ స్టేజ్ క్లాస్) (12వరకు ఆర్ట్స్ అండ్ స్పోర్ట్స్ వృత్తి విద్య లేదా ప్రత్యేక విద్యతో కూడిన అన్ని సబ్జెక్టులకు ఉపాధ్యాయులను సిద్ధం చేస్తుంది.

బి. బి.ఎడ్ నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ బ్యాచిలర్ డిగ్రీ అనేది డిగ్రీ, ఇతర అండర్‌గ్రాడ్యుయేట్ డిగ్రీలకు సమానంగా ఉంటుంది. 4 సంవత్సరాల బి.ఎడ్.తో విద్యార్థులకు మాస్టర్స్ డిగ్రీ ప్రోగ్రామ్ చేపట్టడానికి కూడా అర్హత ఉంటుంది.

సి. ప్రస్తుతం ఉన్న రెండేళ్ల బి.ఎడ్. 2030 వరకు కొనసాగుతుంది. 2030 తర్వాత 4 సంవత్సరాల కార్యక్రమాన్ని అందించే సంస్థలు మాత్రమే 2 సం//లు కార్యక్రమాన్ని కూడా అందిస్తాయి. డిగ్రీ ఉన్నవారికి మాత్రమే ఈ కార్యక్రమాలను అందించటం జరుగుతుంది.

డి. ఉపాధ్యాయలకు వేరే ఏ ఇతర ముందు సిద్ధపాటు కార్యక్రమాలను 2030 తర్వాత అందించటం జరుగదు.

ఇ. ఉపాధ్యాయ విద్యను బహుళ విషయ సంస్థలు మాత్రమే అందిస్తాయి. సేవకు ముందు మంచి ఉపాధ్యాయ సిద్ధపాటు, వివిధ రకాల విషయాలన్నిటిలో నైపుణ్యం, విద్యాదృక్పథంలో సిద్ధాంతపరమైన అవగాహన అవసరం. ఇంకా గట్టి సిద్ధాంతపరమైన అభ్యాస అనుసంధానం కలిగిఉంటిం. దీనికి పాఠశాల ఇతర ముఖ్య అంశాలను, రంగాలలన్నిటి ప్రధాన విద్యను శ్రేణిని, నిపుణుల విషయాలను పాఠశాల నెట్‌వర్క్ అందుబాటును కోరుకుంటుంది.

ఎఫ్. ప్రామాణికమైన, అప్రయోజనాత్మక ఉపాధ్యాయ విద్యాసంస్థలు మూసివేయబడతాయి.

# వృత్తిపర విద్య

## 1. వృత్తిపర విద్యను ఉన్నత విద్యతో అనుసంధానం చేసి, వృత్తిపర విద్యకు ప్రాధాన్యత కల్పించడం

**లక్ష్యం:** సమగ్ర దృక్పథం కలిగిన వృత్తిపర నిపుణులను తయారు చేయడం. విస్తృతస్థాయి సామర్థ్యాలు, 21వ శతాబ్దపు నైపుణ్యాలు, మానవీయ సామాజిక జీవన సందర్భాలపై అవగాహన, బలీయమైన నైతిక పరిధిని, అత్యున్నత వృత్తిపర సామర్థ్యాలతో పాటు పెంపొందించడం.

వృత్తిపర నిపుణుల తయారీలో విద్య స్థానిక ప్రమాణాలకు అనుగుణంగా, ప్రజాప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తూ, క్రమశిక్షణకు విషయ పర అవగాహనకు, ఆచరణాత్మకంగా అభివృద్ధి చెందాలి. ఇలా అభివృద్ధి చెందడానికి, వృత్తిపర విద్య ప్రత్యేకీకరణకు దూరంగా కాకుండా ఉండాలి.

ఎ. వృత్తిపరమైన విద్య **సంపూర్ణ ఉన్నత విద్యా వ్యవస్థలో అంతర్భాగంగా** ఉంటుంది. దీనిలో ప్రత్యేకంగా ఏర్పరచిన సాంకేతిక పరిజ్ఞాన విశ్వవిద్యాలయాలు ఆరోగ్యశాస్త్ర విశ్వవిద్యాలయాలు, న్యాయవ్యవసాయ విశ్వవిద్యాలయాలు, ఇతర రంగాలకు చెందిన లేదా ఈ కోవకు చెందిన సంస్థలు ఇకపై కొనసాగించడం జరగదు. వృత్తిపర విద్య – సాధారణ విద్య అందించే సంస్థలన్నీ ఈ రెండింటినీ అందించే సంస్థలుగా 2030 నాటికి అర్థవంతంగా రూపొందాలి.

బి. **వ్యవసాయ విద్య** అనుబంధ విభాగాలతో పునరుద్ధరించడం జరుగుతుంది. దేశంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో వ్యవసాయ విశ్వవిద్యాలయాలు సుమారు 9% ఉన్నప్పటికి వ్యవసాయ, దాని అనుబంధ శాస్త్రాలలో చేరిన సంఖ్య ఉన్నత విద్యలో చేరిన వారిలో 1% కన్నా తక్కువగా ఉంది. వ్యవసాయ సామర్థ్యం, నాణ్యత ఈ రెండింటిని నైపుణ్యం కలిగిన గ్రాడ్యుయేట్లు, సాంకేతిక నిపుణులు వినూత్న పరిశోధనలు జరిపి ఉత్పత్తి చేసి వాటిని అభ్యాసపూర్వకంగా సాంకేతిక మార్కెట్ విస్తరణలకు అధారంగా అనుసంధానించాలి. సాధారణ విద్యతో అనుసంధానించిన కార్యక్రమాలతో వ్యవసాయం, పశువైద్య శాస్త్రాలలో నిపుణులను సిద్ధం చేసే **సామర్థ్యం** బాగా పెరుగుతుంది. క్షీణిస్తున్న భూ ఉత్పాదకత, వాతావరణ మార్పు, పెరుగుతున్న జనాభాకు ఆహార సమృద్ధి మొదలైన క్లిష్టమైన సమస్యలను తెలుసుకునేటప్పుడు స్థానిక పరిజ్ఞానం, సాంప్రదాయ విజ్ఞానం, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అర్థం చేసుకుని ఉపయోగించగల సామర్థ్యం ఉన్న నిపుణులను అభివృద్ధి చేయడానికి వ్యవసాయ విద్య రూపకల్పన సమగ్రంగా మార్చడం జరుగుతుంది. వ్యవసాయ విద్యను అందించే సంస్థలు **స్థానిక సమాజానికి నేరుగా ప్రయోజనం** చేకూర్చాలి; టెక్నాలజీ ఇంక్యుబేషన్, దాని విస్తరణ ప్రోత్సహించడానికి వ్యవసాయ సాంకేతిక ఉద్యానవనాలను ఏర్పాటు చేయడం ఒక విధానం.

సి. **న్యాయ విద్యా** కార్యక్రమాలు పునర్నిర్మించడం జరుగుతుంది. చట్టంలో వృత్తి విద్యగా న్యాయవిద్య ప్రపంచవ్యాప్తంగా పోటీగా ఉండాలి. ఉత్తమ పద్ధతులను అవలంబించాలి. సకాలంలో న్యాయం కోసం కొత్త సాంకేతికతలను స్వీకరించాలి. అదే సమయంలో, ఇది న్యాయం - సామాజిక, ఆర్థిక, రాజకీయ - రాజ్యాంగ విలువలతో తెలియజేయబడాలి, ప్రజాస్వామ్యం, చట్ట పాలన, మానవ హక్కుల సాధనతో జాతీయ మళ్లి పునర్నిర్మాణం వైపు మళ్లించాలి. **న్యాయ అధ్యయనాల పాఠ్యప్రణాళిక** సాంఘిక-సాంస్కృతిక సందర్భాలతో పాటు, చట్టబద్ధమైన ఆలోచనా చరిత్ర, న్యాయ సూత్రాలు, న్యాయశాస్త్ర అభ్యాసం తదితర సంబంధిత విషయాలను తగిన విధంగా, తగినంతగా ప్రతిబింబించాలి.

న్యాయ విద్యను అందించే రాష్ట్ర సంస్థలు భవిష్యత్ న్యాయవాదులు, న్యాయమూర్తులకు **ద్విభాషా పద్ధతిలో విద్యను** అందించడాన్ని పరిగణించాలి – ఆంగ్లంతో పాటు న్యాయ కార్యక్రమం ఉన్న రాష్ట్రాలలో రాష్ట్ర భాషలో ఈ విద్య ఉండాలి. అనువాద అవసరం ఫలితంగా తలెత్తే చట్టపరమైన పర్యవసాలను తగ్గించడం జరుగుతుంది

డి. **ఆరోగ్య విద్యను** తిరిగి పునర్మించాలంటే విద్యా కార్యక్రమాల వ్యవధి, వాటి నిర్మాణం, రూపకల్పన ప్రజలలో అవి పోషించే పాత్ర దృష్టిలో ఉంచుకోవడం ఎంతైనా అవసరం ఉంది. ఉదాహరణకు ప్రతి ఆరోగ్య సంరక్షణ ప్రక్రియ లేదా వాటి జోక్యం (ఉదా. ఈసీజీ తీసుకోవడం / చదవడం) కోసం తప్పనిసరిగా పూర్తి అర్హత కలిగిన వైద్యుడు అవసరం లేదు. మొత్తం **ఎమ్ బి బి ఎస్ గ్రాడ్యుయేట్లు తప్పనిసరిగా కలిగి ఉండాల్సినవి** : (i) వైద్య నైపుణ్యాలు (ii) రోగనిర్ధారణ నైపుణ్యాలు (iii) శస్త్రచికిత్సా నైపుణ్యాలు (iv) అత్యవసర నైపుణ్యాలు. ప్రాథమిక ఆరోగ్య సంరక్షణలో, మాధ్యమిక ఆసుపత్రులలో పనిచేయడానికి అవసరమైన నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను నియమిస్తే ఆరోగ్య సమస్యలను క్రమం తప్పకుండా అంచనా వేస్తారు. **ఎంబిబిఎస్ కోర్సు మొదటి సంవత్సరం లేదా రెండవ** సంవత్సర పాఠ్య ప్రణాళిక మొత్తం ఆ సైన్స్ **గ్రాడ్యుయేట్లకు సాధారణ ఉమ్మడిపాఠ్యప్రణాళికగా** రూపొందిస్తారు. తర్వాత వారు ఎంబిబిఎస్, బిడిఎస్, నర్సింగ్ లేదా ఇతర ప్రత్యేకాలను తీసుకోవచ్చు. నర్సింగ్, దంత, మొదలైన ఇతర వైద్య విభాగాల గ్రాడ్యుయేట్లు కూడా ఎంబిబిఎస్ కోర్సులో పార్శ్వ ప్రవేశానికి అనుమతించడం జరుగుతుంది. వైద్య విద్య అర్హత పాఠ్యక్రమం దీనికి దోహదపడుతుంది. దీనితో **నర్సింగ్ విద్య నాణ్యత** మెరుగుపడుతుంది; జాతీయ అక్రిడిటేషన్ బాడీ నర్సింగ్, ఇతర ఉప విభాగాల కోసం ఏర్పరుస్తారు. మన ప్రజలు ఆరోగ్య సంరక్షణలో **బహుళవిధ ఎంపికలను** కలిగి ఉన్నందున, మన ఆరోగ్య సంరక్షణ విద్యా విధానం సమగ్రంగా ఉండాలి - దీని అర్థం, అల్లోపతి వైద్య విద్య విద్యార్థులందరికీ ఆయుర్వేదం, యోగా, ప్రకృతివైద్యం, సిద్ధ, యునానీ తదితర పద్ధతులపై హోమియోపతి (ఆయుష్) పై ప్రాథమిక అవగాహన ఉండాలి. దీనికి విరుద్ధంగా. **ఆరోగ్య సంరక్షణ విద్యలో ఆరోగ్య సంరక్షణ రోగ నివారక , సామాజిక ఔషధ** సేవలపై ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది.

ఇ. **సాంకేతిక విద్య** కొన్ని నిర్దిష్ట సవాళ్లను ఎదుర్కొంటుంది, ఎందుకంటే ఈ విభాగాలు పూర్తిగా విజ్ఞానం ఆధారితమైనవి కాకపోవడం లేదా అవి పూర్తిగా నైపుణ్యం ఆధారితమైనవి కాకపోవడం వలన ఈ సమస్యలు తలెత్తుతాయి. ఇంకా, మొత్తం మానవ ప్రయత్నాలపై సాంకేతిక ప్రభావం పెరిగేకొద్దీ, సాంకేతిక విద్య, ఇతర అధ్యయన విభాగాల మధ్య పరస్పరాధీనతలు క్షీణిస్తాయని భావిస్తున్నారు. ఈ రంగాలు అనేక దశాబ్దాలుగా ముందుకు సాగుతూ అభివృద్ధి చెందడానికి మంచి-అర్హతగల వ్యక్తుల అవసరమే. కాకుండా ఆవిష్కరణ, పరిశోధనలను నడిపించడానికి పరిశ్రమలు, సంస్థల మధ్య సత్సంబంధ సహకారం కూడా చాలా అవసరం. ప్రస్తుత, భవిష్యత్ పద్ధతుల కోసం బాగా పరిణితి చెందిన నిపుణులను సిద్ధం చేయడానికి ఇంజనీరింగ్, టెక్నాలజీ **కార్యక్రమాలు పునర్నిర్మించడం** జరుగుతుంది. అంతేకాక మారుతున్న సామాజిక-ఆర్థిక, పర్యావరణ సందర్భాలకు ప్రతిస్పందిస్తూ అభివృద్ధి చెందుతున్న శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోగలం. విద్యార్థులలో వారి విజ్ఞానం, నైపుణ్యాలను విభిన్నంగా బాగా తెలియని సందర్భాలలో కూడా ఉపయోగించే విధంగా, వృత్తిపరమైన వైఖరుల నైతికతలను పెంపొందించే సామర్థ్యాన్ని పెంపొందించే విధంగా **పాఠ్యప్రణాళికలు పునరుద్ధరించడం** జరుగుతుంది. నూతన, అభివృద్ధి చెందుతున్న విభాగాలపై వ్యూహాత్మ పద్ధతి ఉంటుంది, ఉదా. కృత్రిమ మేధస్సు, విషయ విశ్లేషణ మొదలైనవి.

అధికారికగుర్తింపు శ్రేణులను **ప్రోత్సహకాల** సహకారాన్ని పరిశ్రమలతో, అధ్యాపకుల పరిశ్రమ అనుభవంతో, ఇంటర్న్‌షిప్ అవకాశాలు మొదలైనవాటిని అభివృద్ధి పరుస్తారు.

# జాతీయ పరిశోధన సంస్థ

## 1. విద్యాత్మక పరిశోధ నాణ్యతను ప్రోత్సహించడం

**లక్ష్యం :** దేశంలోని అన్ని విద్యావిభాగాలలోను పరిశోధనలను విన్నూత్నంగా శక్తివంతంగా ప్రోత్సహించి, విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో జరుగుతున్న పరిశోధనలపై ప్రత్యేక శ్రద్ధ వహించి, పోటీవ్యవస్థద్వారా పరిశోధనలు చేయడానికి అనుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసి, నిధులనుసమీక్షించి, మార్గనిర్దేశం చేసి సులభతరం చేయడం.

పరిశోధన, ఆవిష్కరణలు అతి పెద్ద, శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేయడానికి, దీనిని స్థిరంగా ఉంచడానికీ, సమాజ పురోగతికీ, దేశం ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి స్ఫూర్తినిస్తాయి. ఈ రోజు ప్రపంచంలో వేగంగా జరుగుతున్న మార్పులలో వాతావరణం, సాంకేతికత, జనాభా చలనశీలతలు, మొదలైనవి - ఒక బలమైన పరిశోధనా వ్యవస్థను గతంలో కంటే చాలా ముఖ్యమైనవిగా చేస్తాయి.

ఎ. భారత ప్రభుత్వ స్వయంప్రతిపత్తి సంస్థగా, పార్లమెంటు చట్టం ద్వారా నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ ను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ సంస్థను సంవత్సరానికి దాదాపు 20,000 కోట్లు (జిడిపిలో ~ 0.1%)మంజూరు చేస్తుంది. నాణ్యమైన పరిశోధన కోసం దేశ పరిశోధన సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడానికి వచ్చే దశాబ్దంలో ఇది క్రమంగా పెరుగుతుంది.

బి. ఈ జాతీయ పరిశోధన పౌండేషన్ ఈ ప్రాథమిక పరిధి పనులను చేస్తుంది.

- పోటీ, బృంద సమీక్షలు వంటి ప్రక్రియలతో విద్యావ్యవస్థలోని అన్ని విభాగాలలోని పరిశోధనలకు నిధులు సమకూర్చడం.
- దేశవ్యాప్తంగా విద్యాసంస్థలలో పరిశోధన సామర్థ్యాన్ని పెంపొందించడం.
- పరిశోధకుల మధ్య ప్రయోజనకరమైన అనుసంధానాలను ఏర్పాటుచేయడం, ప్రభుత్వం, పరిశ్రమలు అత్యవసరమైన జాతీయ సమస్యలను పరిశోధించడానికి, కొత్త పరిశోధనల ఫలితాలను ప్రజల మంచికి ఉపకరించేలా చేయడం.
- ప్రత్యేక బహుమతులు, సెమినార్ల ద్వారా అత్యుత్తమ పరిశోధనలను గుర్తించడం.

సి. ప్రారంభంలో ఈ జాతీ పరిశోధన ఫౌండేషన్ లో సైన్స్, టెక్నాలజీ, సాంఘిక శాస్త్రాలు, కళలు, మానవీయ శాస్త్రాలు అనే నాలుగు ప్రధాన విభాగాలు ఉంటాయి.

# అదనంగా దృష్టి కేంద్రీకరించవలసిన కీలక అంశాలు

## 1. విద్య సాంకేతికత

**లక్ష్యం:** విద్యా స్థాయిలన్నింటిలో సాంకేతికత పరిజ్ఞానాన్ని సముచితంగా అంచించడం. ఉపాధ్యాయుల తయారీకి, అభివృద్ధికి మద్దతు ఇవ్వడానికి, బోధన మెరుగు పరచడానికి, అభ్యాసం, మూల్యాంకన ప్రక్రియలకి, వెనుకబడిన సమూహాలకు విద్యా ప్రవేశాలను మెరుగుపరచడానికి, విద్యా ప్రణాళిక, పరిపాలన, నిర్వహణలను క్రమబద్ధీకరించడానికి ఇది ఉద్దేశించినది.

సాంకేతిక పరిజ్ఞానం అన్ని స్థాయిల విద్యలో సముచితంగా అందేలా చూడటం ఈ పథకం లక్ష్యం: i) బోధన, అభ్యాసం, మూల్యాంకన ప్రక్రియలను మెరుగుపరచడం; ii) ఉపాధ్యాయుల తయారీకి, వారి నిరంతర వృత్తిపరమైన అభివృద్ధికి మద్దతు ఇవ్వడం; iii) వెనుకబడిన సమూహాలకు విద్యా అవకాశాలను పెంచడం, iv) విద్యా ప్రణాళిక, పరిపాలన , నిర్వహణను క్రమబద్ధీకరించడం.

ఎ. **నేషనల్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ ఫోరం** పేరుతో ఒక స్వయంప్రతిపత్తి సంస్థ ఏర్పాటు చేయడం జరుగుతుంది. సాంకేతిక పరిజ్ఞాన ప్రేరణ, విస్తరణ, వాడకాలపై నిర్ణయం తీసుకోవడాన్ని సులభతరం చేస్తుంది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నాయకత్వాల్లో విద్యా సంస్థలు, సంబంధిత వర్గాలకు తాజా విజ్ఞానం, పరిశోధన అలాగే ఉత్తమ పద్ధతులను ఒకరితో ఒకరు సంప్రదించి పంచుకునే అవకాశం కల్పించడం.

**బి.** విద్యా ప్రక్రియల్లో సాంకేతిక అనుసంధానం (ఉదా. అనువాదానికి మద్దతు ఇవ్వడం, బోధనా సహాయంగా పనిచేయడం, వృత్తిపరమైన అభివృద్ధిని కొనసాగించడం, ఆన్‌లైన్ కోర్సులు మొదలైనవి) డిజిటల్ రిపోజిటరీలను గరిష్ఠ స్థాయిలో వినియోగించడం జరుగుతుంది. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడానికి ఉపాధ్యాయ తయారీ, అర్హతగల పరిశోధనకు మద్దతు సాంకేతిక వినియోగం ఇతర సహాయక వినియోగాన్ని చేపట్టడానికి విద్యా సాంకేతిక పరిజ్ఞానంలో కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది.

**సి.** నేషనల్ రిపోజిటరీ ఆఫ్ ఎడ్యుకేషనల్ సంస్థలకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సంబంధించిన విద్యా సమాచారానికి సంబంధించిన సంఖ్యాత్మక రూపంలోని అన్ని రికార్డులను నిర్వహిస్తుంది.

## 2. వృత్తిపర విద్య

**లక్ష్యం:** వృత్తిపరమైన విద్యను అన్ని విద్యా సంస్థలలో - పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో అనుసంధానించడం. 2025 నాటికి కనీసం 50% వృత్తి విద్యను అభ్యాసకులకు అందించడం.

ఈ విధానం భారతదేశ జనాభా డివిడెండ్ పూర్తి సామర్థ్యాన్ని గ్రహించడానికి, 2025 నాటికి పాఠశాల, ఉన్నత విద్యా విధానం ద్వారా కనీసం 50% అభ్యాసకులలో నైపుణ్యం అభివృద్ధిని సాధించాలనే లక్ష్యాన్ని నిర్దేశిస్తుంది.

**ఎ.** వచ్చే దశాబ్దంలో **వృత్తిపర విద్యను అన్ని విద్యా సంస్థలలో** దశలవారీగా విలీనం చేస్తారు. నైపుణ్యాల అంతరాల విశ్లేషణ, స్థానిక అవకాశాల గుర్తింపు ఆధారంగా ప్రాధాన్యతా ప్రాంతాలను ఎంపిక చేయడం జరుగుతుంది. సాంకేతిక, వృత్తి విద్య ఉదార విద్య స్థూలదృష్టిలో భాగం అవుతుంది. వృత్తి విద్య అనుసంధానం కోసం జాతీయ కమిటీ ఈ ప్రయత్నాన్ని పర్యవేక్షిస్తుంది.

**బి.** విద్యాసంస్థలు, సాంకేతిక సంస్థలు, పరిశ్రమల మధ్య **సహకారం** ద్వారా, ఏకీకరణ కోసం ప్రత్యేక నిధితో ఈ పరివర్తన సులువవుతుంది.

**సి.** దీనిలో ప్రతి విభాగాలకు వృత్తులకు సంబంధించి **జాతీయ నైపుణ్యాల అర్హత రూపురేఖ**లో మరింత వివరణ ఉంటుంది. అంతేకాకుండా, అంతర్జాతీయ కార్మిక సంస్థ నిర్వహించే వృత్తుల అంతర్జాతీయ ప్రామాణిక వర్గీకరణతో భారతీయ ప్రమాణాలు సమం చేసే ప్రయత్నం జరుగుతుంది. **ముందస్తు అభ్యాస గుర్తింపు**కు రూపురేఖ ఆధారాన్ని అందిస్తుంది. దీనిలో వారి ఆచరణాత్మక అనుభవాన్ని ఒక క్రమంలో సంబంధిత స్థాయికి అమర్చడం అధికారిక వ్యవస్థకు అనుసంధానించడం జరుగుతుంది. రూపురేఖ సాధారణ విద్య వృత్తి విద్యలో చైతన్యాన్ని సులభతరం చేస్తుంది.

**డి. అండర్‌గ్రాడ్యుయేట్ స్థాయిలో** వృత్తి విద్య **2030-35 నాటికి** 50% నమోదు సామర్థ్యం వరకు ఉంటుంది. ఉన్నత విద్యాసంస్థలు తమ స్వంతంగా లేదా పరిశ్రమతో భాగస్వామ్యంతో వృత్తి విద్యను అందిస్తాయి.

**ఇ.** వృత్తి విద్యను అందించే **నమూనాలు**, అప్రెంటిస్‌షిప్‌ను ఉన్నత విద్యాసంస్థలకు కూడా ప్రయోగించవచ్చు. పరిశ్రమల భాగస్వామ్యంతో ఉన్నత విద్యా సంస్థలలో ఇంక్యుబేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది.

ఎఫ్. భారతదేశంలో అభివృద్ధి చేసిన **'లోక్ విద్య'**, వృత్తిపర విద్యా కోర్సుల అనుసంధానంతో విద్యార్థులకు అందుబాటులోకి వస్తుంది.

## 3. వయోజన విద్య

**లక్ష్యం:** 2030 నాటికి 100% యువజన, వయోజన అక్షరాస్యత రేట్లు సాధించడం, వయోజన నిరంతర విద్యా కార్యక్రమాలను గణనీయంగా విస్తరించడం.

అక్షరాస్యత పునాది, మౌలిక విద్య వ్యక్తిగత, పౌర, ఆర్థిక, జీవితకాల అభ్యాస అవకాశాలలో పాల్గొనడానికి వీలు కల్పిస్తాయి - ఇది ప్రతి పౌరుడి హక్కు. అయినప్పటికీ, మన యువజన , వయోజన జనాభాలో ఆమోదయోగ్యం కాని నిష్పత్తిలో ఇప్పటికీ నిరక్షరాస్యులుగానే మిగిలిపోవడం జరుగుతుంది.

**ఎ**. అక్షరాస్యత పునాది, గణితశాస్త్ర అవగాహన, క్లిష్టమైన జీవన నైపుణ్యాలు, వృత్తిపర నైపుణ్యాలు, ప్రాథమిక విద్య, నిరంతర విద్య అనే ఐదు విస్తృత అంశాలను పూర్తి చేయడానికి వయోజన విద్య కోసం జాతీయ పాఠ్య ప్రణాళిక ముసాయిదాను అభివృద్ధి చేయడం జరుగుతుంది. పాఠ్యపుస్తకాలు, అభ్యాస సామగ్రితో అంచనా ధృవీకరణ ప్రమాణాలతో ఈ ముసాయిదాకు అనుగుణంగా అభివృద్ధి చేస్తారు.

**బి**. వయోజన విద్యా కేంద్ర నిర్వాహక **ఉద్యోగ బృందం**, బోధకులతో పాటు, జాతీయ వయోజన విద్య శిక్షకులకార్యక్రమం సృష్టించి, ఒక్కొక్కరిని లక్ష్యంగా బోధించే పెద్ద బృందం వయోజన విద్యను అందించడానికి సామర్థ్యం కలిగి ఉంటుంది.

**సి**. ప్రస్తుతం **అనుసరించే దృక్పధాలు** – **కార్యక్రమాలు** ఆధారంగా దీనిలో పాల్గొనేవారిని గుర్తించడానికి ఉపయోగపడతాయి. దీనిలో భాగంగా సామాజిక స్వచ్ఛంద సేవకులు ప్రోత్సహిస్తారు - సమాజంలోని అక్షరాస్యత కలిగిన ప్రతి సభ్యుడు కనీసం ఒక వ్యక్తికి చదవడానికి నేర్పించడం దీనిలో ఒక ముఖ్య వ్యూహం. దీనిపై పెద్ద **ఎత్తున ప్రజల్లో** అవగాహన ఏర్పరుస్తారు. దీనిలో **మహిళల అక్షరాస్యత**కు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుంది.

## 4. భారతీయ భాషల ఉన్నతి

**లక్ష్యం:** భారతీయ భాషలన్నింటిని సంరక్షిస్తూ, పురోభివృద్ధి, ఘనత పొందేలా చేయడం.

దేశంలోని ప్రతి ప్రాంత సంస్కృతి, సంప్రదాయాలను నిజమైన రీతిలో సంరక్షిస్తూ, సమ్మిళిత భావన ఏర్పరచడానికి వివిధ పాఠశాలల్లోని విద్యార్థులందరూ వాస్తవ అవగాహనను కలిగి ఉండడానికి దేశంలోని గిరిజన భాషలతో సహా అన్ని భారతీయ భాషలకు సముచిత గౌరవం ఇచ్చినప్పుడే సాధ్యమౌతుంది. అందువలన భారతీయ సుసంపన్న భాషా సాహిత్యాలను సంపూర్ణంగా సంరక్షించాలి.

ఎ. భాషా సాహిత్యాలు, శాస్త్రీయ పదబంధాలు, భారతీయ భాషలకు సంబంధించి ప్రాధాన్యతను పొందడానికి దేశవ్యాప్తంగా భాషాసాహిత్య కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలి. ఉపాధ్యాయులు, అధ్యాపకుల నియామకం, కేంద్రీకృత పరిశోధనలు జరగాలి. ప్రాచీన (క్లాసికల్) భాషలను ప్రోత్సహించాలి.

బి. ప్రస్తుతం ఉన్న ప్రాచీన (క్లాసికల్) భాషా సాహిత్యాల పురోభివృద్ధికి తోడ్పడుతున్న జాతీయ సంస్థలను బలోపేతం చేయాలి. పాళీ, పర్షియన్, ప్రాకృతాల కోసం ఒక జాతీయ సంస్థను ఏర్పాటుచేయాలి.

సి. దేశవ్యాప్తంగా ప్రజలందరూ ఒకేరీతిగా ఉపయోగించే విధంగా పదబంధాలను తయారుచేసే కమీషన్ ఫర్ సైంటిఫిక్ అండ్ టెక్నికల్ టర్మినాలజీ సంస్థ విధులను విస్తృతపరచి, దీని పరిధిలోకి కేవలం భౌతిక శాస్త్ర పదాలే కాక, ఇతర అన్ని శాస్త్రాలు, రంగాలు, విద్యావిషయాలకు సంబంధించిన అంశాలు చేర్చి విస్తృతపరచడం జరుగుతుంది.

# రాష్ట్రీయ శిక్షా అయోగ్

## 1. విద్యా విధానాన్ని మార్చడంలో : రాష్ట్రీయ శిక్షా ఆయోగ్

**లక్ష్యం:** భారతదేశ విద్యా వ్యవస్థ సమష్టి పనితీరు, అన్ని స్థాయిల్లో సమానత, శ్రేష్ఠత అందించే లక్ష్యాల్ని అమలుపరచడం.

భారతీయ విద్యావ్యవస్థకు పనితనాన్ని పెంచే ఉత్తేజకరమైన నాయకత్వం పెంపొందించడం.

ఎ. రాష్ట్రీయ శిక్షా ఆయోగ్ లేదా జాతీయ విద్యా సంఘం ప్రధానమంత్రి అధ్యక్షతన అత్యున్నత సంస్థగా ఏర్పాటు చేయడం జరుగుతుంది.

బి. కేంద్ర విద్యాశాఖ మంత్రి ఉపాధ్యక్షునిగా ఉండి, రోజువారీ విషయాలకు ప్రత్యక్ష బాధ్యత వహించడం జరుగుతుంది.

సి. ప్రముఖ విద్యావేత్తలు, పరిశోధకులు, కేంద్ర మంత్రులు, రాష్ట్రాల ముఖ్యమంత్రుల ప్రతినిధులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖ నిపుణులను **ఆయోగ్ కలిగి ఉంటుంది**. ఆయోగ్ సభ్యులందరూ అధిక నైపుణ్యం కలిగి, వారి రంగాల్లో ప్రజలకు సహకరించి, ఆలోచనల్లో సమగ్రత, స్వతంత్రలు గల వ్యక్తులుగా ఉంటారు.

డి. ఆయోగ్ **భారతదేశంలో విద్యకు సంరక్షకునిగా** ఉంటుంది. ఇది మన సమాజంలోని వైవిధ్యాన్ని సమన్వయించుకుంటూ దీనిని సాధిస్తుంది. జాతీయ స్థాయి, రాష్ట్ర స్థాయి, సంస్థాగత స్థాయిల్లోని సంబంధిత క్రియాశీలకర్తలు నాయకుల నుండి సమర్థవంతమైన ఆలోచనల్ని ఏకకాలంలో సులభతరం చేస్తుంది.

ఇ. ఆయోగ్ సమష్టితత్త్వాన్ని, సమన్వయాన్ని సాధించడానికిచడానికి **ప్రతి రాష్ట్రంతో సన్నిహితంగా కలిసి పనిచేస్తుంది.** రాష్ట్రీయ శిక్షా ఆయోగ్ లేదా జాతీయ విద్యా సంస్థ అందించే విద్య కోసం రాష్ట్రాలు అత్యున్నత రాష్ట్ర స్థాయి సంస్థలను ఏర్పాటు చేయవచ్చు.

# విద్యా పెట్టుబడి

## 1. విద్యా పెట్టుబడి

ఐ. ఈ విధానం విద్యపై పెట్టుబడులను పెంచడానికి కట్టుబడి ఉంది. ఎందుకంటే సమాజ భవిష్యత్తు మెరుగు పరచడానికి అంతకుమించిన పెట్టుబడి లేదని నమ్ముతుంది. విద్యా ప్రయోజనాలు మొత్తం సమాజానికి లభిస్తాయి.

జె. ఈ విధానం వల్ల **10 సంవత్సరాల వ్యవధిలో కేంద్రప్రభుత్వం, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు విద్యపై ప్రభుత్వ పెట్టుబడులను 20% కి పెంచాలని భావిస్తోంది.**

కె. ప్రయోజనాలున్న ప్రత్యేక తక్కువ ప్రాతినిధ్యం గల బలహీన సమూహాలకు సమాన అధిక నాణ్యత గల విద్యను అందించడానికి ముఖ్యమైన భాగాలైన అభ్యాస వనరులు, విద్యార్థుల భద్రత, శ్రేయస్సు, పోషకాలకు మద్దతు, తగిన సిబ్బంది, ఉపాధ్యాయ అభివృద్ధి వంటి అన్ని కార్యక్రమాలకు ఆర్థిక సహాయం విషయంలో రాజీపడదు.

ఎల్. ఈ విధానం విద్యారంగంలో పునరుజ్జీవనం, క్రియాశీల ప్రచారానికి మద్దతు ఇవ్వాలని ప్రైవేటు దాతృత్వ కార్యకలాపాలకు పిలుపునిస్తోంది. లాభాపేక్షలేని ప్రాతిపదికన అన్ని ప్రజా సంక్షేమ నిధులు ఇప్పటికే ఉన్న విద్యా సంస్థల క్లిష్టమైన అవసరాలకు మార్చబడతాయి.

ఎం. ప్రధానంగా మౌలిక సదుపాయాలు, వనరులకు సంబంధించిన వ్యయంతో పాటు, ఈ విధానం ఈ కింది **కీలక వాంఛిత విషయాలను** గుర్తిస్తుంది: i) ప్రారంభ బాల్యం విద్య విస్తరణ, మెరుగుదల, (ii) అక్షరాస్యత పునాది, గణితం (iii) తగినంత సముచితమైన పాఠశాల సముదాయాలు, (iv) ఆహారం, పోషణ (అల్పాహారం మధ్యాహ్న భోజనం) (v) ఉపాధ్యాయ విద్య, ఉపాధ్యాయుల వృత్తిపరమైన అభివృద్ధి (vi) కళాశాలలు, విశ్వవిద్యాలయాలను పునరుద్ధరించడం vii) పరిశోధన.

ఎన్. పరిపాలన, నిర్వహణకు సజావుగా, సమయానుకూలంగా నిధులు. సంభావ్యతతో వాటి వినియోగంపై దృష్టి పెడుతుంది. వేరువేరు చేయడం స్పష్టంగా పాత్రలకూ, సంస్థలకు సాధికారత, స్వయంప్రతిపత్తి, నిర్వహణ నాయకత్వంలో ప్రజలను నియమించడం, పౌరపాట్లపై దృష్టి సారిస్తుంది.

ఒ. విధానం ఈ **విద్యావాణిజ్యీకరణ** విషయం, 'తేలికైనదే కానీ గట్టిది'. నియంత్రణ విధానం, ప్రభుత్వ విద్యలో గణనీయమైన పెట్టుబడులు, పారదర్శకతతో కూడిన సుపరిపాలన కోసం వివిధ యంత్రాంగాల పర్యవేక్షణ పారదర్శకంగా ప్రజలకు సమాచారాన్ని వెల్లడి చేస్తుంది.

## 2. ముందుకు వెళ్లే దారి

విద్యతో సంబంధం ఉన్న వివిధ సంస్థల సమన్వయంతో సంస్థల వివిధ సమష్టిగా, నేతృత్వంలోని కీలక చర్యలు మంచి పాలన, సమీక్ష కోసం ఒక ప్రణాళికతో పాటుగా, ఈ విధానం దాని స్ఫూర్తిని సంకల్పాన్ని అమలు చేయడాన్ని ఈ విధానం వివరిస్తుంది.

మానవజాతి ప్రతి యుగంలోని  విజ్ఞానాన్ని మునుపటి అన్ని తరాలు సృష్టించిన మొత్తాన్ని సూచిస్తుంది, దీనికి ప్రస్తుత తరం తనదైన విజ్ఞానాన్ని దాన్ని జోడిస్తుంది.

దీని చిహ్నంలోని విభాగాలు జ్ఞాన సముదాయ నిరంతరతను, ఆద్యంతాలు ఎరుగని శాశ్వత, అభివృద్ధి చెందుతున్న,  జ్ఞాన స్వభావాన్ని సూచిస్తుంది.

ఈ విధానం ఈ నిరంతరాయంలో భాగంగా  విజ్ఞాన సృష్టి, ప్రసారం, ఉపయోగం, అవిచ్ఛిన్న జ్ఞాన వ్యాప్తిలను గురించి తెలియజేస్తుంది.

